నిర్వాసిత రైతులకు

# న్యాయమైన పరిహారం అందిస్తాం..

జిల్లా కలెక్టర్ బసంత కుమార్.



పుట్టపర్తి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందజేస్తామని సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలులో ధర్మవరం మండలానికి రైల్వే లైన్లకు

మిగతా 12 ▸▸




మనం



అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం | ఫిబ్రవరి 21 | 2023 | పేజీలు 12




# అమ్మ తోడు... అమాయకులవి దొరికితే అడ్డంగా పడగొడతారు!!

ఈ కమర్షియల్ ఆసుపత్రికి వాహనాల పార్కింగ్ రోడ్డులోనే అధికార పార్టీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే పేరు చెప్పుకొని... రోడ్డులోకే అనధికారిక సెల్లార్ తో, ఆ సెల్లార్ లో మళ్ళీ గదులు, దల్యాబ్ లు పక్కా కమర్షియల్ గా పైరవీలు జరిపి..



- పైసల్ పైరవీగాళ్లకు అభయహస్తం
- అక్రమాల అనంత ప్లానింగ్ లో బహిరంగ వసూళ్లకు తెర..
- వత్తాసు పలుకుతున్న పైపై ఉన్నతాధికారులు
- తూ....పోతున్న దర్యాప్తు అధికారులు..
- రోజురోజుకీ దిగజారిపోతున్న నగర పాలక టౌన్ ప్లానింగ్..

ఓట్లు,నోట్లు, ఆర్థికంగా, రాజకీయంగా అండదండలున్నవారికీ ఇక్కడ సలాం కొట్టి గులాం గిరి చేస్తున్నారు. ఏమీ లేని అమాయకులు, పేద, మధ్యతరగతి వారివైతే మరీ దారుణం అమ్మతోడు దొరికిందంటే మాత్రం అడ్డంగా పడగొడతారు. అది చిన్నపాటి గుడిసైనా, రోడ్డు సైడ్ బండి అయినా బంక్ అయినా సరే వదలరు సుమీ. అదే అన్ని విధాలా కలవారైతే అత్యంత ఖరీదైన మున్సిపల్ స్థలం, ఆర్ అండ్ బి స్థలం ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న అభయ హస్తమిస్తూ పైసల్ ఇచ్చే పైరవీగాళ్ల తో పక్కాగా ములకత్ అవుతున్నారు.

మిగతా 11



# వారం రోజుల్లో 103 మొబైల్ ఫోన్లు రికవరి.

పోగొట్టుకున్నవారికి అందజేసిన జిల్లా ఎస్.పి.

అనంతపురం. ఫిబ్రవరి 20 మనం న్యూస్ ప్రతినిధి.

జిల్లా పోలీసులు వారం రోజుల్లో 103మొబైల్ ఫోన్లను రికవరీ చేసారు. పోగొట్టుకున్న వారికి సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి వాటిని అందజేసారు. 4 మొబైల్ ఫోన్లను ఇతర రాష్ట్రాలు, ప్రాంతాలకు ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా ఉచితంగా డోర్ డెలివరీ చేశారు.

12



తెలుగుదేశం పార్టీ గెలుపునకు

# ప్రతి ఒక్కరు ఐక్యతతో పనిచేయాలి

పార్టీ కార్యాలయంలో క్లస్టర్లు యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం

మిగతా 10 ▸▸



04

మాజీ ఎంపీ కుటుంబానికి

# న్యాయం జరిగింది

– పొగాకు రామచంద్ర



జనంలో ధైర్యంగా తిరుగుతున్నామంటే

# అందుకు జగనన్నే కారణం

– ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

రూపాయి అవినీతి లేకుండా, ఒక్క రిమార్క్ రాకుండా, మధ్య దళారీల వ్యవస్థల్లేకుండా నేరుగా ప్రజల అకౌంట్లలోకి రూ.2 లక్షల కోట్లు చేరాయంటే అది ఎవరి గొప్పతనం? మన జగనన్నదేనని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.

మిగతా 11 ▸▸



దివంగత నేత మాజీ ఎంపీ సానిపల్లి గంగాధర్



# ఎమ్మెల్సీగా ఎన్నికైన సానిపల్లి మంగమ్మ.

- బోయ, వాల్మీకి ఓటర్లను తమ వైపు తిప్పుకొనె లక్ష్యం.
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో గెలపోటములను శాసించే సత్తాఉన్న సామాజిక వర్గం.

05

# ప్రజల సంక్షేమం కోరే ప్రభుత్వం : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి






**శింగనమల, ఫిబ్రవరి 20 ( మనం న్యూస్) :**

మండల కేంద్రంలో రామాలయం గుడి ప్రాంగణంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు మరియు గృహసారధులు శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివారెడ్డి, నియెజకవర్గ పరిశీలకులు రాజారెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహాయ్య పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా అన్నీ వర్గాల ప్రజల సంక్షేమం కోరే వైస్సార్సీపీ ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వం నియమించిన సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు బాధ్యతగా విధులు నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళి ఆ కుటుంబానికి సంక్షేమ పథకాలు ద్వారా చేకూరిన లబ్ధి, బ్యాంకు ఖాతాకు జమ చేయబడిన నగదు వంటి వివరాలు తెలియ జేస్తూ అవగాహన కల్పించారన్నారు. స్థానిక నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కన్వీనర్లు, గృహసారధులను ఎంపిక చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యోగేశ్వరి జెడ్పిటిసి కంచిరెడ్డి సుధా సింగల్ విండ్ మండల అధ్యక్షుడు బొమ్మన శ్రీరాంరెడ్డి మండల కన్వీనర్ పట్నం నాగేష్ మాజీ కన్వీనర్ చెన్నకేశవ యాదవ్ శ్రీకాంత్ రెడ్డి పరంధామ రెడ్డి ప్రేమ్ నాథ్ రెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

**శింగనమల, ఫిబ్రవరి 20 ( మనం న్యూస్) :**

వివాహాలకు 10 వేల రూపాయల చొప్పున ఇరువురి కి 20 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం శింగనమల మండలం ఆకులేడు గ్రామనివాసులు శ్రీమతి తలారి నాగవేణి శ్రీ తలారిపుల్లన్న, కుమారుడు శ్రీనివాసులు వివాహం కి అలాగే కల్లుమడి గ్రామానికి చెందిన శ్రీమతి జి.సువర్ణ శ్రీ జి.నాగేంద్ర కుమార్తె జి.స్వప్న వివాహానికి ఒకొక్కరికి 10 వేల రూపాయల చొప్పున 20 వేలు రూపాయలు ఆర్థిక




సహాయం చేసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్ మాజీ ఎంపీటీసీ కూళ్ళాయప్ప, యం.ఆదినారాయణ, శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, వాణీజ్య విభాగం కార్యదర్శి దేరంగుల శంకరయ్య, రంగస్వామి, అకులేడుపవన్, అగ్బర్, సుధాకర్ నాయుడు, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భక్తి శ్రద్దలతో శ్రీ సిద్దేశ్వర స్వామి అగ్నిగుండం మహొత్సవం

### - హేమావతిలో పోటెత్తిన భక్తజనం

**అమరాపురం,ఫిబ్రవరి 20,మనంన్యూస్:**



అమరాపురం మండలంలో ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన సోమవారం స్వామి వారి అగ్నిగుండం మహొత్సవంను భక్తులు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం వివిధ అభిషేకములు జరిపి ప్రత్యేక అలంకరణచేసి మహామంగళ హారతి,తీర్థ ప్రసాదం గావించారు. భక్తులు ఉపవాస దీక్షతో హేమావతి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని దూపంతో పాటు తమ పంట పొలాల్లో పండించిన దాన్యాలు (గింజలు)కొబ్బరి,చింతపండు తదితరవాటిని అగ్నిగుండంలో వేసి తమమొక్కుబడులను తీర్చుకున్నారు. మండుతున్న ఎండలను కూడ లెక్కచేయకుండా భక్తులు అగ్నిగుండ మహొత్సవం కార్యక్రమానికి పోటెత్తడం విశేషం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాకమిటి చైర్మన్ మంజునాథ్, స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి,గ్రామ కార్యదర్శి సురేష్ బాబులు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనియ సంఘటనలకు చోటు లేకుండా మడకశిర సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరులు తమ పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులే కాక కర్నాటకలోని బెంగళూరు, తుమకూరు, మధుగిరి, శిర,పావగడ, హిరియూరు, చిత్రదుర్గం, చళ్ళకెర, అనంతపురము, హిందూపురం,తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కురుబ సముదాయం నాయకుడు లింగన్న జన్మదిన వేడుకలు

### - ముఖ్య అతిథిగా మాజీమంత్రి నరసేగౌడ్



**అమరాపురం,ఫిబ్రవరి 20,మనంన్యూస్:**

అమరాపురం మండలం,హాలుకూరు గ్రామానికి చెందిన కురుబ సముదాయం నాయకుడు,విశ్రాంత ఇంజనీర్ లింగన్న 91వ జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక శ్రీ గంగాధరేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భసంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా మాజీ మంత్రి ఎచ్.బి. నరసేగౌడ్ హాజరయ్యారు. అదేవిదంగా సమాజాసేవకుడు, కుంచిటి వక్కలిగా సముదాయం నాయకుడు హాలుకూరు కాంతారాజు లింగన్నకు శాలువాకప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వక్తలు మాట్లాడుతూ కురుబ వర్గానికి చెందిన లింగన్న ఇంజనీర్గా బెంగళూరులో స్థిరపడ్డారన్నారు. ఎందరో నిరుద్యోగుల కు ఉపాధి అవకాశం కల్పించిన విషయం తెల్సిందేనన్నారు. హాలుకూరు గ్రామంలో శ్రీ గంగాధరేశ్వర స్వామి దేవాలయంను నిర్మించారన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయన నిండునూరేళ్ళు ఆనందంగా వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుబ సమాజం నాయకులు అతని స్నేహితులు,సన్నితులు, బంధువులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



పాఠ్యాంశంలోని పాఠాలను చదివిస్తున్న మండల ఎంఈఓ చంద్రశేఖర్

## కలగళ్ల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి ఈ.చంద్రశేఖర్

**కూడేరు, ఫిబ్రవరి 20 ( మనం న్యూస్) :**

మండల పరిధిలోని కలగళ్ల పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ తనిఖీ చేయడం జరిగింది, సందర్భంగా పాఠశాల యందు రికార్డులను పరిశీలించడం, జగనన్న గోరుముద్దులలో భాగంగా మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు, ప్రతిరోజు మెనూ ప్రకారంగా మంచి రుచికరమైన ఆహారమును చేస్తున్నారా లేదా అని మిడ్ డే మీల్స్ ఏజెన్సీ నిర్వాహకులను ఆరా తీయడం జరిగింది, అలాగే పాఠశాలలోని విద్యార్థుల తో కలిసి భోజనం చేయడం, పాఠశాల గదులను పరిశీలించి విద్యార్థిని విద్యార్థులతో పాఠ్యాంశంలోని చదువులు గూర్చి విద్యార్థులను ఎలా విద్యను అభ్యసిస్తున్నారు ఉపాధ్యాయులు పాఠాలు సరిగా చెబుతున్నారా అని విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశంలోని పాఠాలను విద్యార్థులతో చదివించి వారు ఎంతవరకు చదువుతున్నారు అని తెలుసుకోవడం జరిగినది, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో విద్యను అర్థమయ్యే లాగా పిల్లలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ పైనే ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులను ప్రధానం

### - సమాజ సేవకుడు హాలుకూరు కాంతారాజు

**అమరాపురం,ఫిబ్రవరి 20,మనంన్యూస్:**

అమరాపురం మండలం,హేమావతి పంచాయతీ గుణేహళ్లి గ్రామంలో రెండురోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆటల పోటీలలో గెలిచిన విజేతలకు సోమవారం సమాజ సేవకుడు, కుంచిటి వక్కలిగా సముదాయ నాయకుడు, వైసిపి నేత హాలుకూరు కాంతారాజు బహుమతులను ప్రధానం చేసాడు. రెండు రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఆటలపోటీలలో కర్నాటకలోని పావగడ తాలూకు పెమ్మనహళ్లి గ్రామ యూత్స్ విజేతగా నిలవడంతో మొదటి బహుమతిని అందుకోగా, గుణేహళ్లి యూత్స్ రన్నర్స్గా రెండవ బహుమతి అందుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంతారాజు మాట్లాడుతూ ప్రతి ఆటలపోటీలలో కూడ గెలుపు,ఓటమిలను సమానంగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఓటమి గెలుపుకు తొలిమెట్టు అన్నారు. క్రీడా ఆటలపోటీలు మనసు ఉల్లాసానికి ఎంతగానో దోహద పడుతాయన్నారు. మొదటి బహుమతి షిల్డ్ అందించిన కాబటరాజును క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులు ఘనంగా సన్మనించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అభిమానులు,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గూగూడు జంట ఆలయాలను దర్శించుకున్న పరిటాల శ్రీరామ్

**నార్పల ఫిబ్రవరి 20(మనం న్యూస్) :** ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం రామాపురం గ్రామంలో ఒక కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ వెళ్తుండగా నార్పల మండలం గూగూడు గ్రామంలో జంట ఆలయాలు శ్రీ గూగూడు కుళ్లాయిస్వామి, ఆంజనేయ స్వామి దర్శించుకొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ధర్మవరం నియోజ కవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటి సభ్యులు ఆలం నరసానాయుడు మరియు మండల నాయకులు,కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ‘గాలి’ నిరాధార ఆరోపణలు మానుకోవాలి.

## జిల్లా విలేకరుల సంఘం అధ్యక్షుడు హితువు.




బళ్ళారి, ఫిబ్రవరి 20, మనం ప్రతినిధి.

బాధ్యతాయుత స్థానంలో ఉన్న, గాలి సోమశేఖర్ రెడ్డి, నిరాధార ఆరోపణలను చేయడం మానుకోవాలని, కర్ణాటక వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా విభాగం అధ్యక్షుడు, యాల్పి, వలి భాష, సిటీ ఎమ్మెల్యేకు హితువు పలికారు. సోమవారం పత్రిక భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్రికా భవనంలో జరిగిన ఓ సమావేశంలో బళ్లారి సిటీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి, కొంతమంది విలేకరులు తనను మామూళ్లకు డిమాండ్ చేసినట్టు, ఆరోపించిన నేపథ్యంలో, జిల్లా విలేకరుల సంఘం కౌంటర్ ఇచ్చింది . మిమ్మల్ని మేము నేరుగా అడిగేది ఏమిటంటే, మంత్లీ మామూలు ఇమ్మని మిమ్మల్ని డిమాండ్ చేసిన విలేకరుల పేర్లేమిటి, వారు ఎప్పుడు డిమాండ్ చేశారు ఎందుకు డిమాండ్ చేశారు. మరి మీరెందుకు మౌనంగా ఉన్నారు, వారు డిమాండ్ చేసిన వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చు, విలేకరుల సంఘం పదాధికారుల దృష్టికి తీసుకొని రావచ్చు. ఇవేవీ చర్యలు తీసుకోకుండా నేరుగా పత్రికా గోష్టిలో, బాధ్యతాయుతమైన స్థానంలో విధులు నిర్వహిస్తున్న విలేకరులపై, నిరాహార ఆరోపణలు చేయడం ఏమిటని నిలదీశారు. ఇప్పటికైనా మీరు బాధ్యతగా వ్యవహరించి, మిమ్మల్ని మామూలు అడిగిన వారి పేర్లు బహిరంగపరచండి లేదా ఫిర్యాదు చేయండి లేదా విలేకరుల సంఘానికి తెలపండి. అని డిమాండ్ చేశారు. నవభారత నిర్మాణంలో తమ వంతు సేవలందిస్తున్న మీడియాపై, మీరు బురద చల్లడంసమంజసం కాదన్నారు. గతంలో కూడా మీరు ఇలాగే విలేకరులతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు సరికాదని, మీ ప్రవర్తన పై బిజెపి రాష్ట్ర నాయకుడు నళి న్ కుమార్ కటీల్ కు, ఫిర్యాదు చేస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో, సంఘం ప్రధాన కార్యదర్శి వి రవి, ఇతర విలేకరులు పాల్గొన్నారు.



## శ్రీ సిద్దేశ్వర స్వామి అగ్నిగుండం మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

మడకశిర, ఫిబ్రవరి 20, మనంన్యూస్:

అమరాపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామివారి అగ్నిగుండం మహోత్సవం నకు సోమవారం మాజీ మంత్రి,నీలకంఠాపురం దేవస్థానములు సేవా ట్రస్ట్ చైర్మన్ రఘువీరారెడ్డి హాజరై దూపంవేసి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.తోలుత ఆయన శ్రీ సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను జరిపించారు.మహమంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.ఆలయకమిటి,దేవాలయం అర్చకుల బృందం రఘువీరాకు ఆలయ గౌరవమర్యాదలతో ఘన స్వాగతం పలికారు.ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆయన అనుచరులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# భూ పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి.



బళ్ళారి, ఫిబ్రవరి 20, మనం ప్రతినిధి.

జిల్లా పరిధిలోని కుడితిని ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామంటూ, బలవంతంగా వ్యవసాయ భూములను లాక్కున్న ప్రభుత్వం వెంటనే కోర్టు ఆదేశాల మేరకు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని,కర్ణాటక ప్రాంత రైతు సంఘం ఉపాధ్యక్షుడు, యు బసవరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాల క్రితం రైతులు అనుమతి లేకుండానే, రాష్ట్ర ప్రభుత్వంతో కేఐఏడిబి చేతులు కలిపి, కుడితిని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన దాదాపు 12 వేల ఎకరాల భూమిని బలవంతంగా స్వాధీనపరచుకుందన్నారు. తమకు సైతం ఈ ప్రాంతాలలో పరిశ్రమలు వస్తే తమకు ఉపాధితో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్న ఆశతో భూములు ఇచ్చామన్నారు. కానీ సంవత్సరాలు గడిచిపోతున్న, ఇక్కడ ఒక్క కర్మాగారం కూడా ఏర్పాటు కాలేదన్నారు. ఇందుకు తమ ప్రతిగా జిల్లా కోర్టులో కేసు వేయగా భూములు కోల్పోయిన రైతులకు వెంటనే మార్కెట్ వేలకు పరిహారం చెల్లించాలని ఆదేశించింది, కానీ కే ఐ ఏ డి బి సంస్థ మొండిగా సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు, జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పునే దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సమర్థించిందన్నారు. పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వానికి మూడు నెలలు గడువు ఇచ్చిందన్నారు. గడువు ముగింపుకు వస్తున్న నష్టపోయిన రైతులకు మాత్రం పరిహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలను సైతం భేఖాతారు చేస్తున్నారంటే, విచిత్రంగా ఉందన్నారు. ప్రస్తుతం ప్రతి రైతుకు కోటి రూపాయలకు పైగానే ఎకరాకు చెల్లించాల్సి ఉంటుందని ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. తమకు న్యాయం జరిగేంత వరకు రైతు పోరాటాలు ఆగవని హెచ్చరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో రైతు సంఘం నాయకులు శివశంకర్, నాగదేవ,పోలప్ప ఆనంద సురేష లతోపాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అర్‌జేడి ప్రతాప్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి



హిందూపురం మనం న్యూస్ ఫిబ్రవరి 20

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు హిందూపురండిప్యూటీ తాసిల్దార్ కివినతి పత్రంఇవ్వడంజరిగింది. ఈ సందర్భంగా ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ ఆర్జెడి ప్రతాపరెడ్డి అధికారిగా కాకుండా అధికార పార్టీ ఎన్నికల ఏజెంట్ గా వ్యవహరిస్తున్నారని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించేందుకు అడ్డదారులు తొక్కుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నార న్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడం కడప కర్నూలు అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే రహస్య సమావేశాలు నిర్వహిస్తూ ఉండడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు అధికార పార్టీ ఎన్నికల ఏజెంటుగా ఉన్న ఆర్ జెడ్ ప్రతాపరెడ్డిని వెంటనే విధుల నుండి తొలగించి సస్పెండ్ చేయాలని, ఎన్నికల కమిషన్ విచారణకు ఆదేశించినప్పటికీ లెక్కచేయకుండా అహంభావంతో హెచ్ఎంలతో ప్రభుత్వ ఉపాధ్యాయులతో రహస్య సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆర్జెడి ప్రతాపరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకుల వేణుగోపాల్, వర్షిద్, కార్తీక్, వరుణ్, దినేష్,హర్ష, మోహన్,గోపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సమర్థవంతంగా ఎన్నికల విజయానికి శ్రమించాలి.

### కెఆర్‌పి రాష్ట్ర అధ్యక్షులు సిసి హేమలత

బళ్ళారి, ఫిబ్రవరి20. మనం ప్రతినిధి.



2023 విధానసభ ఎన్నికల్లో కళ్యాణ రాజ్య ప్రగతి పక్ష ( కె ఆర్ పి పి) పార్టీ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో విజయం సాధించేందుకు కార్యకర్తలు నాయకులు శక్తికి మించి శ్రమించాలని, ఆ పార్టీ మహిళా విభాగం, రాష్ట్ర అధ్యక్షులు, సీసీ హేమలత పేర్కొన్నారు. సోమవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో జిల్లాస్థాయి నాయకులు కార్యకర్తల తో సమావేశమై పార్టీ గెలుపు మాట్లాడారు. ప్రతిష్టాత్మకంగా బళ్లారి సిటీ స్థానానికి, పార్టీ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి, గాలి జనార్దన్ రెడ్డి సతీమణి, లక్ష్మీ అరుణ, పోటీ చేస్తున్నట్టు, ఆమె విజయానికి, ప్రధానంగా మహిళలు అన్ని వార్డులను పర్యటించి, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు శ్రమించాలన్నారు. కార్యకర్తలు గ్రూపులుగా విభజించుకొని పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి అని తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని మహిళలు, సంఘటితులై, పార్టీ విజయానికి కృషి చేయాలని తాను అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం చేస్తానన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో సంఘం జిల్లా స్థాయి నాయకులు హంపి రమణ, లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏడు మంది నామినేషన్లు దాఖలు.

అనంతపురం. ఫిబ్రవరి 20 మనం న్యూస్

కడప–అనంతపురము–కర్నూల్ ఉపాధ్యాయ, పట్టభద్ర, స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం ఏడు మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసారు.ఉపాధ్యాయ నియోజక వర్గంకు సందె మాధవరావు (ఇండిపెండెంట్) నామినేషన్ దాఖలు చేశారు.అదేవిదంగా పట్టభద్రుల నియోజక వర్గంకు ఆరు మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో ఎం. ఆనంద్ కృష్ణ





(ఇండిపెండెంట్),పోతులనాగరాజు(ఇండిపెండెంట్), పిల్లకదపు చంద్రశేఖర్ (ఇండిపెండెంట్),రాగిరి చంద్రప్ప (ఇండిపెండెంట్), సల్కాపురం అమృత్ కుమార్ (ఇండిపెండెంట్), నల్లాని రమేశ్ నాయుడు (ఇండిపెండెంట్), లున్నారు. స్థానిక సంస్థల నియోజకవర్గంకు ఎవరూ నామినేషన్లు దాఖలు చేయలేదు.

## రెండుసార్లు వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు కెక్కిన
# కురువల ఆణిముత్యం....



గోరంట్ల, ఫిబ్రవరి 20 మనం న్యూస్ :

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అంటేనే చాలా ఆసక్తికరంగా ఉంటాయి.... ప్రపంచంలోని అరుదైన ఘటన గిన్నిస్ బుక్ లోకి ఎక్కుతుంటాయి. ప్రతి సంవత్సరం ఒక ప్రామాణిక పుస్తకం అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రపంచ రికార్డులను నమోదు చేస్తుంది. ఇందులో మానవులు సాధించిన ఘన విజయాలు, ప్రకృతిలో జరిగే విపరీతాలను గుర్తింపబడతాయి.

ఈ కోవలోనే :

●యోగాలో అష్టా వక్ర ఆసనంలో సుదీర్ఘ అభ్యసికుడుగా ఒకసారి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్...

●ఒక్క నిమిషం లోనే ఎక్కువ దేశాల కాలింగ్ కోడ్ లను గుర్తించిన వ్యక్తిగా గుర్తించిన వ్యక్తిగా రెండవసారి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ పొందిన కురువల ఆణిముత్యం... ముద్దుబిడ్డ డాక్టర్ కురువ మజారి మల్లికార్జున...

చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి గిన్నిస్ రికార్డు సృష్టించాడు. యోగాలో ఎనిమిది వక్ర ఆసనాలు వేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. చిత్తూరు జిల్లా సదుం మండలం నడిగడ్డ పంచాయతీ కురవపల్లికి చెందిన కురువ మజారి చిన్నమల్లయ్య, కురువ రాజమ్మల కుమారుడు డాక్టర్ కురువ మజారి

- •యోగాలో అష్టా వక్ర ఆసనంలో సుదీర్ఘ అభ్యసికుడుగా ఒక్కసారి...
- •ఒక్క నిమిషం లోనే ఎక్కువ దేశాల కాలింగ్ కోడ్ లను గుర్తించిన వ్యక్తిగా రెండోసారి...
- •వరల్డ్ గిన్నిస్ ఆఫ్ రికార్డు బద్దలు కొట్టిన కురువుల ముద్దుబిడ్డ మజారి మల్లికార్జున....



మొదటిసారి..యోగాలో వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ కెక్కిన మల్లికార్జున...

మల్లికార్జున గిన్నిస్ బుక్ లో రెండుసార్లు సరికొత్త రికార్డులు సృష్టించాడు...

మల్లికార్జున కుటుంబం వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తోంది. సదుం లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో 4వ తరగతి వరకు, నడిగడ్డ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు చదివాడు. 6 నుంచి ఇంటర్ వరకు మదనపల్లె వలసపల్లిలోని నవోదయ పాఠశాలలో చదివాడు. ఆ తర్వాత పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి యూనివర్సిటీలో డిగ్రీ నుంచి పీహెచ్ వరకు చదివి, ప్రస్తుతం భీమిలిలోని యోగా చైతన్య ఇన్స్టిట్యూట్లో పీజీ డిప్లమో చేశాడు.గిన్నిస్ రికార్డు సృష్టించిన మల్లికార్జునకు దేశ రాష్ట్ర నలుమూలల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**ఒకటవ సారి :**

మెజారి మల్లికార్జున యోగాలో అష్టా వక్ర ఆసనం యొక్క సుదీర్ఘ అభ్యాసకుడిగా ప్రపంచంలో ప్రసిద్ధి చెందాడు.గతంలో తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి మూడు నిమిషాల 26 సెకన్ల పాటు ఈ ఆసనం చేశాడు. అతని రికార్డును బద్దలు కొడుతూ.. మల్లికార్జున 4 నిమిషాల వన్ సెకను సరికొత్త రికార్డు సృష్టించాడు. అతని ప్రతిభను గుర్తించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఒకటవ సారి పొందాడు.

**మరి రెండవసారి :**

ఒక నిమిషంలో ఎక్కువ దేశాల కాలింగ్ కోడ్ లను గుర్తించిన వ్యక్తిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. గతంలో చెన్నైకి చెందిన వ్యక్తి ఒక నిమిషంలో 51 దేశాల కాలింగ్ కోడ్ లను గుర్తించగా డాక్టర్ మేజారి మల్లికార్జున ఒక నిమిషంలో 56 దేశాల కాలింగ్ కోడ్ లు గుర్తించి ఈ రికార్డు సాధించాడు.



రెండవసారి వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుకెక్కిన మల్లికార్జున..

అతను ఈ రికార్డు కోసం దాదాపు నాలుగు నెలల పాటూ సాధన చేశారు. 2022 డిసెంబర్ లో రెండు సార్లు ప్రయత్నించి విఫలమయ్యాడు. జనవరి 26 న పుంగనూరు లో ఇద్దరు నిపుణుల సమక్షంలో ఈ రికార్డు కోసం ప్రయత్నించి విజయవంతంగా రికార్డు నెలకొల్పాడు. ఆ వీడియోను రికార్డు చేసి లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపగా వారు దానిని సమీక్షించి కొత్త రికార్డుగా గుర్తిస్తూ డాక్టర్ మేజారి మల్లికార్జున కు బుధవారం లండన్ నుంచి ప్రశంసా పత్రాన్ని పంపారు.

మల్లికార్జున ఇప్పుడు తిరుపతిలో ధీర ఎడుకేర్ పేరుతో ఒక స్టార్టప్ కంపెనీ స్థాపించి, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరియర్ గైడెన్స్, యోగా మొదలైన వాటిలో శిక్షణ ఇస్తున్నారు.ప్రభుత్వం ఇలాంటి మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి మేధాశక్తి కి పదును పెట్టి వారికి గుర్తింపు కలిగే విధంగా సహకారాలు అందించాలని ఆశిద్దాం....



# గృహ సారథులకు శిక్షణ

పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 20 :

స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే శంకర నారాయణ స్వగృహంలో సోమవారం సచివాలయ కన్వీనర్లకు, గృహ సారథులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ నారాయణ మాట్లాడుతూ...ప్రతి గడపకు వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ అనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించాలన్నారు. ప్రతి కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో తెలియ జేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఇచ్చిన స్టిక్కర్లను అతికించాలని తెలియజేశారు. 2024లో జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడితేనే భవిష్యత్తులో ఉపయోగ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ లో నాగలూరు, గోనిపేట, మావటూరు ,రాంపురం సచివాలయం కన్వీనర్లు గృహ సోదరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరాములు ,ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి, కన్వీనర్లు బోయ నరసింహ,నాగలూరు బాబు, మాజీ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి ,శ్యాం నాయక్ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# రాప్తాడు సచివాలయాన్ని పరిశీలించిన హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

**రాప్తాడు మనం న్యూస్ ఫిబ్రవరి 20:** రాప్తాడు గ్రామ సచివాలయాన్ని ప్రిన్సిపల్ శాఖ హెూం సెక్రటరీ, రాష్ట్ర సచివాలయాల ఇన్చార్జ్, అడిషనల్ డీజీ ఐపీఎస్ హరీష్ కుమార్ గుప్త సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. రాప్తాడు గ్రామ సచివాలయ సందర్శనకు వచ్చిన హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు పుష్పగిచాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్ కుమార్ గుప్త సచివాలయంలో పనిచేసే వివిధ శాఖల సిబ్బంది తో మాట్లాడారు. మీరు ఏ శాఖకు సంబంధించి పనిచేస్తున్నారు. మీ శాఖలో పనితీరు ఎలా ఉంది. తదితర వివరాలు వారితో ఆరా తీశారు. అనంతరం సచివాలయ మహిళా పోలీసులతో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కాగినెల్లి పకీరప్ప, అనంతపురం డిఎస్పీ ప్రసాద్ రెడ్డి, ఇటుకలపల్లి సిఐ మోహన్, రాప్తాడు ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తారకరత్నకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి.



అనంతపురం. ఫిబ్రవరి 20 మనం న్యూస్ : ప్రముఖ సినీ నటుడు నందమూరి తారకరత్న మృతికి అనంతపురం తెలుగు దేశం నేత సంతాపం తెలిపారు. సోమవారం అయన తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో ప్రభాకర చౌదరి తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారకరత్న మరణం సినీ లోకానికి, తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. ఆసుపత్రిలో కోలుకుంటున్నారన్న తరుణంలో మరణించడం బాధకరమ న్నారు. తారక రత్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి నందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మారుతి కుమార్ గౌడ్, దేవల్ల మురళి, డిష్ నాగరాజు, సరిపూటీ రమణ, బుల్లె శివ బాల, నారాయణ స్వామి యాదవ్, కూచి హరి, గోపాల్ గౌడ్, కుంచెపు వెంకటేష్, జయం భాష, ఈడిగ శ్రీనివాసులు, వెంకటేష్, చెరుకు తోట పవన్ ,మనోహర్, ముత్యాలు, సున్నం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కుటుంబానికి
# న్యాయం జరిగింది
### - పొగాకు రామచంద్ర

**అనంతపురం ఫిబ్రవరి 20మనం బ్యూరో**



దివంగత బీసీ నేత, మాజీ ఎంపీ కీ.శే. సానిపల్లి గంగాధర్ సతీమణి మంగమ్మ గారికి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా ప్రకటించడంతో మాజీ ఎంపీ కుటుంబానికి న్యాయం జరిగిందని వాల్మీకి ఎస్టీ సాధన రాష్ట్ర నేత, పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ సిపి నాయకులు పొగాకు రామచంద్ర హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైకాపా ఆవిర్భావం ప్రారంభంలో 2012-2014 సంవత్సరాల మధ్య మాజీ ఎంపీ గంగాధర్ సతీమణి మంగమ్మ గారు పెనుకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్తగా పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారని వాల్మీకి కులంలోని ఒక వర్గం వ్యతిరేకించడంతో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ నారాయణను పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించారన్నారు. సానిపల్లి మంగమ్మగారి కష్టాన్ని గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకిలను గుర్తించి, గౌరవించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి అండగా ఉంటామని పొగాకు రామచంద్ర తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి
### కన్నీటి పర్వంతమైన తోటి విద్యార్థులు

**చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 20 మనం న్యూస్:** స్థానిక ఏపీ మోడల్ ( ఆదర్శ) స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న నందకిషోర్ స్థానిక చెన్నేకొత్తపల్లి మండల ఎన్ హెచ్ 44 నంబరు జాతీయ రహదారి వై జంక్షన్ నందు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి తల్లి నాగమణి భారత దేశ రక్షణ కోసం మిలటరీ లో చేరతానంటివే అంటూ రోదించడం స్థానికులను అందరిని చాలా బాధకు గురి చేసింది. విద్యార్థి నందకిషోర్ మృతి చెందడంతో తన భౌతిక కాయాన్ని చూసి తోటి విద్యార్థులు స్నేహితులు కన్నీటి పర్వంతమయ్యారు. ప్రిన్సిపల్ స్వర్ణలత ఏపీ మోడల్ స్కూల్ సిబ్బంది నందకిషోర్ భౌతిక కాయానికి కన్నీటి వీడ్కోలు పలికారు.



# యాదవ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి కేటాయించాలి

**- యాదవ యువజన సంఘం అధ్యక్షులు జిట్టా రామ్మోహన్ యాదవ్**

**అనంతపురం, ఫిబ్రవరి 20 మనం న్యూస్ :**

ఉమ్మడి అనంత జిల్లాల్లో యాదవ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ యాదవ్, జిల్లా యాదవ యువజన సంఘం అధ్యక్షులు జిట్టా రామ్మోహన్ యాదవ్ లు డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు పూర్తయిన యాదవులకు నామినేటెడ్ పదవులు ఇవ్వకపోవడాన్ని యాదవ సామాజిక వర్గం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జిల్లాలో 12 ఎమ్మెల్యే, రెండు ఎంపీ స్థానాల్లో యాదవులు ఏకపక్షంగా గెలిపించిన ఉమ్మడి జిల్లాలోని ప్రజాప్రతినిధులు యాదవులకు సరైన మద్దతు ఇవ్వడంలేదని.. ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి ఇవ్వకపోతే రాబోవు కాలంలో యాదవ సంఘాలన్నీ బలోపేతం చేసి గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయిలో బహిరంగ సభలు ఏర్పాటు చేసి వైసిపి ప్రభుత్వం యాదవులకు ఏం చేసిందో ఎందుకు ఓటు వేయాలో వివరిస్తామన్నారు. యాదవులకు సముచిత స్థానం కల్పించినప్పుడే రాబోవుకాలంలో వైసీపీతో కలిసి నడుస్తామన్నారు. కార్యక్రమంలో విజయ్ యాదవ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, నరసయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా యాదవ యువజన సంఘం **అధ్యక్షులు జిట్టా రామ్మోహన్ యాదవ్**



## గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి చేసిన..

# ఎమ్మెల్యే వంశీ పై చర్యలు తీసుకోవాలి

**- టిడిపి నేతలు వెంకటనారాయణ, సిమెంట్ పోలన్న**

**అనంతపురం, ఫిబ్రవరి 20 మనం న్యూస్:**

గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి చేసిన ఎమ్మెల్యే వంశీ, వైసిపి గుండాలు, వైసీపీ కార్యకర్తలపై కేసు నమోదు చేయాలని అనంతపురం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, నగర అధ్యక్షుడు సిమెంట్ పోలన్న డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టిడిపి అర్బన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వంశీ అనుచరులు దాడి చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పై దాడి చేయడం దాడి చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు చేయడాన్ని జీర్ణించుకోలేని వంశీ, వైసిపి గుండాలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని ఫర్నిచర్, కంప్యూటర్లు కార్యాలయం లోని వాహనాలపై నిప్పంటించడం ప్రజాస్వామికమన్నారు. దుశ్చర్య ప్రజాస్వామ్యంలో చీకటి రోజు అని, ఎన్ని రోజులు ఇలా పాలను కొనసాగిస్తారని.. ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వంశీకి అన్ని విధాలుగా రాజకీయంగా అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీని నాశనం చేయాలని చూడడం.. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దడమే అవుతుందన్నారు. మరోసారి తెలుగుదేశం నాయకులపై కానీ, కార్యకర్తలపై కానీ దాడులు చేస్తే తెలుగు తమ్ముళ్ల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

## మతపరమైన అంశాలను తెరపైకి తెచ్చిన విసి,రిజిస్టర్‌లను

# తక్షణం విధుల నుండి తొలగించాలి

**ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్**




**అనంతపురం, ఫిబ్రవరి 20 మనం న్యూస్:**

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో కులమతాలకతీతంగా విద్యార్థులకు విజ్ఞానాన్ని బోధించాల్సిన విసి, రిజిస్ట్రార్లు మూఢ నమ్మకాలను, మూఢ విశ్వాసాలను తెరపైకి తెస్తున్నారని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ మండిపడ్డారు. యువజన సమాఖ్య నాయకులతో కలసి సోమవారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. అటు దేశం ఇటు రాష్ట్రం నలుమూలల నుండి అన్ని మతాల విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువు కోసం వస్తుంటారని గుర్తు చేశారు. అలాంటి విద్యాలయంలో అభ్యసించేందుకు యూనివర్సిటీలో ఉపకులపతి, రిజిస్ట్రార్లు మతబోధకులుగా మారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్దేశించిన మృత్యువును ఆపేందుకు ఎస్కేయూ లో మృత్యుంజయ హోమం తలపెట్టడం హేయమైన చర్య అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వెంటనే అలాంటి వారిని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మృత్యుంజయ హోమం చేయాలని ఆదేశాలు జారీ చేసి టీచింగ్ స్టాఫ్ తో 500 లు, నాన్ టీచింగ్ స్టాఫ్ తో 100, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులతో 100 రూపాయలు వసూలు చేయడం అత్యంత దారుణమని తూర్పారబట్టారు. మేధా సంపద అధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత యునివర్సిటీ ఆచార్యులపై ఉందని సూచించారు. తమ మతపరమైన ఆలోచనలు విద్యార్థులపై ప్రభావితం చూపే విధంగా విసి, రిజిస్టర్లు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి రాము, లిఖిల్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఎం బషాకు సన్మానం



**అనంతపురం, ఫిబ్రవరి 20 మనం న్యూస్ :**

ఐఎంఎం ఆర్గనైజేషన్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రమీజా నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐఎంఎం వ్యవస్థాపకులు మహబూబ్ బాషాను ఆమె కుటుంబ సభ్యులు సన్మానించారు. సోమవారం బనగానపల్లెలోని రమీజా గృహప్రవేశానికి హాజరైన ఐఎంఎం బాషా మాట్లాడుతూ.. వచ్చే నెల మార్చి 10వ తేదీన బనగానపల్లెలో ఐఎంఎం కమిటీ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని.

ఆ సమావేశంలో ముస్లిం మైనార్టీల సమస్యల పట్ల చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బనగానపల్లె మండల అధ్యక్షులు కరిముల్లా, ఉపాధ్యక్షులు హుస్సేన్ వలి, అల్లా బకాష్, హుస్సేన్, ఇమ్రాన్, ఆరిఫ్, మున్వర్ బాషా, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఎన్నికైన సానిపల్లి మంగమ్మ.

**అనంతపురం ఫిబ్రవరి 20 మనం బ్యూరో**

స్థానిక సంస్థల కోటాలో వైసీపీ అభ్యర్థి తరపున ఎమ్మెల్సీగా మంగమ్మను ఎంపిక చేసిన అధిష్టానం బోయ, వాల్మీకుల ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. బీసీల్లో బలమైన సామాజిక వర్గం వాల్మీకి, బోయ కులానికి చెందిన సానిపల్లి మంగమ్మ ను ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గం నుంచి అధిష్టానం ఎంపిక చేసింది రాష్ట్రంలో ఉమ్మడి అనంతపురం తో పాటు కర్నూలు, కడప,చిత్తూరు జిల్లాలో వాల్మీకులు బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్నారు ముఖ్యంగా అనంతపురం జిల్లాలో ఎటువంటి ఎన్నికలు జరిగినా అభ్యర్థుల విజయ అవకాశాలు శాసించే స్థాయికి వాల్మీకి, బోయలు ఉన్నారు వాస్తవంగా తెలుగుదేశం ఆవిర్భావం నుంచి మెజార్టీ వాల్మీకులు ఆ పార్టీ వెంట నడుస్తున్నారు ఈ క్రమంలో భవిష్యత్తులో వాల్మీకి వర్గాన్ని తమ వైపు తిప్పుకునేందుకు వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం ముందుచూపుతో సానిపల్లి మంగమ్మ ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అలాగే మంగమ్మ కుటుంబానికి రాజకీయ చరిత్ర ఉండడం మరో కలిసొచ్చే అవకాశం గా చెప్పవచ్చు.దివంగత నేత మాజీ ఎంపీ సానిపల్లి గంగాధర్ కు మంగమ్మ భార్య గంగాధర్ పెనుగొండ నియోజకవర్గం లోని గుట్టూరు సింగల్ విండో అధ్యక్షునిగా రాజకీయ ప్రవేశం చేశారు 1989 నుండి 1991 మరియు 1998 సంవత్సరంలో హిందూపురం పార్లమెంటు మెంబర్ గా (ఎంపీగా) గెలుపొందారు ముందుగా 1989లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎస్ రామచంద్ర రెడ్డి పై విజయం సాధించారు అనంతరం పార్లమెంట్ రద్దు కావడంతో 1991 లో తిరిగి అదే రామచంద్ర రెడ్డి పై మరోసారి విజయం సాధించారు 19 96 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రామచంద్రారెడ్డి పై ఓటమి పాలయ్యారు 1998లో రామచంద్ర రెడ్డి పై మరోసారి ఎంపీగా విజయం సాధించారు 2000 సంవత్సరంలో ఎంపీగా కొనసాగారు 2006లో అనారోగ్యంతో గంగాధర్ కన్నుమూశారు గంగాధర్ కు నలుగురు సోదరులు, నలుగురు కుమారులు ఉన్నారు మాజీ ఎంపీ గంగాధర్ భర్త మృతితో మంగమ్మ రాజకీయ రంగప్రవేశం చేశారు వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావం నుంచి గంగాధర్ భార్య మంగమ్మ వారి కుటుంబం పార్టీలో చురుకుగా పని అన్ని రకాల ఎన్నికలలో అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం సానిపల్లి మంగమను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు బోయ,వాల్మీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రాప్తాడులో టీడీపీ సత్తా ఏంటో చూపించాలి



- నారా లోకేష్ పాదయాత్రకి జనం విశేషంగా తరలి రావాలి
- ప్రజల కోసమే లోకేష్ 4వేల కిలోమీటర్ల పాదయాత్ర
- నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త.. యాత్రకు సన్నద్ధం కావాలి
- రాప్తాడు నేతలకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు

**అనంతపురం, ఫిబ్రవరి 20 మనం న్యూస్ :**

రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త, నాయకుడు నారా లోకేష్ పాదయాత్రకు సన్నద్ధం కావాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురంలోని తన స్వగృహంలో రాప్తాడు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, వివిధ విభాగాల నాయకులతో సమావేశమయ్యారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు నారా లోకేష్ చేపట్టిన 4వేల కిలోమీటర్ల పాదయాత్రను విజయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో జరుగుతున్న పాదయాత్ర... వచ్చే నెలలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చేరుకుంటుందన్నారు.ముందుగా కదిరి, ధర్మవరం తరువాత రాప్తాడులోకి పాదయాత్ర వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు దీనికి సన్నద్ధం కావాలన్నారు. నియోజకవర్గంలో ఏ ఏ ప్రాంతాల మీదుగా పాదయాత్ర ఉంటే బాగుంటుందనే అంశం పై చర్చించారు. ప్రజా సమస్యలు ఎక్కువగా కనిపించే విధంగా పాదయాత్ర సాగేలా ఉండాలన్నారు. చిత్తూరు జిల్లాకు మించిన స్పందన రాప్తాడు నియోజకవర్గంలో కల్పించాలన్నారు. నియోజకవర్గంలో గత నాలుగేళ్లుగా అధికార పార్టీ నాయకులు చేసిన దౌర్జన్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలను లోకేష్ దృష్టికి తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా ఈ ప్రభుత్వంపై విసిగిపోయారని.. అందుకే వారికి సరైన సమాచారం అందిస్తే.. పాదయాత్రలో పెద్ద సంఖ్యలో జనం పాల్గొంటారన్నారు. ప్రతి గ్రామం నుంచి కూడా పాదయాత్రకు వచ్చేలా ప్రణాళిక చేసుకోవాలని సునీత సూచించారు. మరోవైపు నియోజకవర్గంలో పార్టీ పురోగతి పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. ఎవరూ నిర్లక్ష్యంగా ఉండకూదని.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎప్పుడో ఎన్నికలు వచ్చినప్పుడు చూద్దామనుకుంటే కుదరదని.. ప్రజల పక్షాన మనం ప్రతి రోజు పని చేసినప్పుడే వారు ఆదరిస్తారన్నారు. నాయకులు కొన్ని చోట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని.. ఇక నుంచి అలా ఉంటే కుదరదన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని సూచించారు.



## జంట హత్యల కేసులో 9 మంది అరెస్ట్.

**గుంతకల్లు, మనం న్యూస్ ఫిబ్రవరి 20:**

గుంతకల్ పట్టణంలో ఈ నెల 14న జరిగిన జంట హత్యల కేసులో సోమవారం 9 మందిని రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు ఆస్తి తగాదాలే కారణంగా ఈ హత్యలు జరిగినట్లు పోలీసులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు వీరిలో భరత సింహారెడ్డి సుగుణ దీపం సుబ్బరాయుడు ఈడిగ ప్రకాష్ గౌడ్ దేవేందర్ రెడ్డి దూదేకుల మాలతి అబ్దుల్లా గోవిందప్ప గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు గత మూడు దశాబ్దాల నుండి ఆస్తి పంపకాల విషయంలో గొడవలు జరుగుతున్నట్టుగా మంతకల్ రెడ్డి కోటిరెడ్డి భాస్కర్ రెడ్డి నీలకంఠారెడ్డి కేశవరెడ్డి లకు విభేదాలు ఉన్నాయని వీరు కోర్టు కేసులు క్రిమినల్ కేసులు పెట్టుకోవడం జరిగిందని వీరిలో మిగతావారు చనిపోగా హేమ కోటిరెడ్డి సుధాకర్ రెడ్డి మాత్రమే మిగిలారు వీరిద్దరి మధ్య తారాస్థాయిలో విభేదాలు ఉండడంతో ఒకరినొకరు చంపుకోవాలనే సుపారీలు ఇచ్చుకున్నారు ఇటీవల సుధాకర్ రెడ్డి చనిపోవడంతో హేమ కోటిరెడ్డి టపాసులు కాల్చుకొని సంబరాలు చేసుకున్నట్లు తెలుసుకున్న సుధాకర్ రెడ్డి కొడుకు భరత సింహారెడ్డి పగతో తన బంధువులు మరియు నమ్మకస్తులతో 15 రోజుల నుండి రెక్కీ నిర్వహిస్తూ అదునుచూసి పథకం ప్రకారం హేమ కోటిరెడ్డిని హతమార్చినట్లు తెలిసింది అడ్డువచ్చిన డ్రైవర్ శిక్షావల్లి కూడా హత్య చేశారు వీరిని సోమవారం నేషనల్ హైవే 44 గుత్తి పట్టణంలో బాట సుంకులమ్మ గుడి దగ్గర నిందితులను అరెస్టు చేశామని వారి నుండి రెండు కార్లు ఒక ద్విచక్ర వాహనము హత్యకు ఉపయోగించిన పిడిబాకు కాల్చేసిన హార్డ్ డిస్క్ బూడిద స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలియజేశారు కేసును చేదించినందుకు పోలీసులను పై అధికారులు ప్రశంసించినట్లు కూడా తెలిపారు.

## గన్నవరం తెలుగుదేశం పార్టీపై దాడి అమానుషం

**అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి**

సింగనమల, ఫిబ్రవరి 20 (మనం న్యూస్ ) :



గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై వైయస్సార్సీపీ గూండాలు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేయడం అమానుషమని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకుడు చిన్నపై దాడికి నిరసనగా ఉదయం పోలీస్ స్టేషన్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఫిర్యాదు చేయడం స్థానిక ఎమ్మెల్యే వంశీ జీర్ణించుకోలేకపోవడం ఈరోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో వైయస్సార్సీపి గుండాలు కార్యకర్తలు పార్టీ కార్యాలయం పై దాడి చేయడమే కాక ఫర్నిచర్లు కంప్యూటర్లు స్థానిక నాయకుల వాహనాలు నిప్పంటించడం అమానుషమని పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం దీనికి నిదర్శనం అని ఎన్నాళ్ళో ఈ చీకటి రాజ్యాన్ని కొనసాగిస్తారని ఇలాగే కొనసాగిస్తే 2024 లో మీకు తగిన ప్రజలు మీకు గుణపాఠం తప్పదని ఆయన వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.



## లేపాక్షి ఆలయంను సందర్శించిన స్పెయిన్ దేశస్తులు

**లేపాక్షి మనం న్యూస్ ఫిబ్రవరి 20:**

శ్రీ సత్యసాయి జిల్లా నందు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గాపాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంను సోమవారం మధ్యాహ్నం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ తరపున వచ్చినటువంటి 25 మంది స్పెయిన్ దేశస్తులు సందర్శించారు. హిందూపురం రూరల్ మండలంలోని పూలకుంట గ్రామంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికలాంగుల సంఘాల సభ్యులతో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శిల్పాలు, చిత్రలేఖనాలను తిలకించి సెల్ఫీలను తీసుకున్నారు. అదేవిధంగా ఆలయంలో జరుగుతున్న చండీయాగం ను తిలకించారు.ఏటిఎల్ వన్నూరుస్వామి, ఎస్టీల్ క్రిష్ణయ్యతో పాటు జిఎస్, సి.ఎస్ లు వారి వెంట ఉన్నారు.

## ఎమ్మెల్సీ స్థానాల్లో కాపులకు మొండి చేయి చూపిన వైసిపి..

**- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్**

**అనంతపురం, ఫిబ్రవరి 20 మనం న్యూస్ :**



జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్

స్థానిక సంస్థలు, శాసనసభ్యులు, గవర్నర్ కోటాలో భర్తీ చేయాల్సిన 18 ఎమ్మెల్సీ స్థానాల్లో కాపులకు వైసీపీ ప్రభుత్వం మొండిచేయి చూపిందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని తాము తప్పు పట్టడం లేదని.. అయితే రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కాపులను విస్మరించడం వైసిపికి కాపుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. వైసిపిలో ఉన్న కాపు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పవన్ కళ్యాణ్ పై నోరు వేసుకుని పడిపోవడమే తప్పు.. కాపు జాతికి రాజకీయ ప్రాధాన్యత 18 స్థానాల్లో కనీసం ఒక్కరికి కూడా అవకాశం కల్పించక పోయిన నోరెత్తి మాట్లాడలేకపోతున్నారని దుయ్యబట్టారు. వైసిపి లోని కాపు నాయకులు ఇప్పుడైనా బుద్ధి తెచ్చుకుని కాపులకు సముచిత స్థానం దక్కేలా కృషి చేయాలని హితవు పలికారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని కాపులు మీకు తగిన గుణపాఠం చెబుతారని పత్తి చంద్రశేఖర్ హెచ్చరించారు.

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని సబ్ కలెక్టర్ కి వినతి



**పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 20:** పెనుకొండ నగర పంచాయతీ లోని గత ఆరు సంవత్సరాల క్రిందట ఎన్టీఆర్ కాలనీలో ఇల్లు పట్టాలు ఇచ్చి ప్రభుత్వం ఇల్లు కట్టించడం జరిగిందని, కాలనీ నందు అంగన్వాడి స్కూలు కు స్థలం కేటాయించడం జరిగిందని, ఆ స్థలంలో ఇప్పుడు కొంతమంది స్థలాన్ని ఆక్రమిస్తున్నారని కావున స్థలాన్ని కాపాడాలని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కార్తీక్ కి సిపిఎం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్తిక్ స్పందిస్తూ వెంటనే మండల తాసిల్దార్ కి స్థలాన్ని పరిశీలించి రిపోర్టు ఇవ్వాలని, ఆదేశించడం జరిగిందని ఎన్టీఆర్ కాలనీలో మండల తాసిల్దార్ స్వర్ణలత, ఆర్ఐ, విఆర్ఓ వెళ్లి స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఇక్కడ ప్రభుత్వ స్థలంలో ఎవరైనా ఆక్రమిస్తే వెంటనే మా దృష్టిలో తీసుకురావాలని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. ఎవరైనా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసు లు లక్ష్మీనారాయణ, నరసింహులు, ఆంజనేయులు, సిపిఎం నాయకులు తిప్పన్న, బాబావాలి సిఐటియు నాయకులు వజ్రం నాగప్ప ,రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట రుణము రెన్యువల్ చేసుకోండి

**నల్లచెరువు ,పిబ్రవరి 20, మనం న్యూస్ :** నల్లచెరువు మండలంలోని వ్యవసాయ సహకార సంగం నందు ఖాతాదారులు తీసుకున్న పంట రుణములకు సంబంధించిన- 2022. - సంవత్సరములకు రైతులు చెల్లించవలసిన వడ్డీ బాపతు మొత్తము ఈనెల 15.3. 2023. వ తేదీలోగా చెల్లించి పంట రుణముల వడ్డీ రెన్యువల్ చేసుకోవాలని సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయ చంద్రారెడ్డి . ప్రకటన తెలిపారు. రైతులు రెన్యువల్ చేసినవారికి ప్రభుత్వ వారు వారికి మాత్రమే ప్రభుత్వ రాయితీలు సున్నా వడ్డీ, పావలా వడ్డీ, క్రాప్ ఇన్సూరెన్స్ ,మొదలవు పథకాలు రైతులు లబ్ధి పొందవచ్చునని, కావున రైతులు సహకారం సంఘం ఖాతాదారులు పంట రుణాలు క్రాస్ సిసిఎల్ లోన్స్ లకు సంబంధించిన సకాలంలో వడ్డీ చెల్లించి ప్రభుత్వ పథకాలు ద్వారా లబ్ధి పొందాలని తెలిపారు ఈ ప్రకటనలో పాల్గొన్నవారు. సీఈవో. మల్లికార్జున రెడ్డి, కార్యదర్శులు శీను వాసులు, వెంకటరమణ, లక్ష్మీపతి నాయుడు , పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# కేసులకు భయపడే ప్రసక్తే లేదు.





**నాపై 15కేసులు ఉన్నాయి.**

**తెలుగుదేశం అధికారంలోకి**

**వచ్చాక రోజుకు ఒకటి చొప్పున కొట్టి వేయించుకుందాం.**

**నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొనండి.**

**తాడిమర్రి టీడీపీ నేతలకు పరిటాల శ్రీరామ్ పిలుపు.**

ధర్మవరం. ఫిబ్రవరి 20 మనం న్యూస్

అధికార పార్టీ నాయకులు తమపై బనాయిస్తున్న అక్రమ కేసులకు ఎవరూ భయపడేది లేదని ధర్మవరం నియోజకవర్గ నియోజకవర్గ టీ డి పి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం అయన నియోజకవర్గం పరిధిలోని తాడిమర్రిలో పర్యటించారు.తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో పార్టీ అభివృద్ధి గురించి చర్చించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తాను ధర్మవరం ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి ఇప్పటివరకూ 15కేసులు పెట్టారన్నారు.ఇంకా 15కేసులు పెట్టినా తాను భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఇలాంటి కేసులను రోజుకు ఒకటి చొప్పున కొట్టివేస్తారన్న ధీమాను శ్రీరామ్ వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా ఈ ప్రభుత్వాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అయన పిలుపునిచ్చారు. శ్రీరామ్ ముందుగా గూగూడు కుళ్లాయిస్వామిని దర్శించుకున్నారు. దేవాలయ పాలకవర్గం వారు ఆలయ మర్యాదలతో శ్రీరామ్ కు స్వాగతం పలికారు.అయన శింగనమల నియోజకవర్గ టూమెన్ కమిటీ సభ్యులతో కలసి కుళ్లాయిస్వామి, ఆంజనేయ స్వామిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరువాత తాడిమర్రి మండలంలోని రామాపురం, కునుకుంట్ల, చిల్ల కొండాయపల్లి, పిన్నదరి, నిడిగల్లు పంచాయతీల్లో పర్యటించారు. అక్కడ నాయకులతో సమావేశమై నారా లోకేష్ పాదయాత్రపై చర్చించారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వచ్చే నెలలో జిల్లాకు చేరుకుంటుందన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో సాగే నారా లోకేష్ యాత్రను విజయవంతం చేయాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలో రానంత జనం తరలివచ్చి.. నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొనేలా నాయకులు సిద్ధం కావాలన్నారు.నియోజకవర్గంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను లోకేష్ దృష్టి తీసుకు వెళ్లాలన్నారు.రాబోవు కాలంలో టీడీపీ అధికారంలోకి వచ్చాక అవి తొందరగా పరిష్కారం అవుతాయాన్నారు. అలాగే వై సి పి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న బాధలు లోకేష్ దృష్టికి తీసుకెళ్తే.. రానున్న రోజుల్లో అలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తారన్నారు. వై సి పి ప్రభుత్వ పాలకులు చురుగ్గా పాల్గొంటున్న టీడీపీ నాయకులను కనుగొని వారిపై కేసులు పెట్టి బెదిరిస్తున్నారన్నారు.ఇలాంటి వాటికి ఎవరూ భయపడరాద న్నారు. ఇలాంటి కేసులు మనల్ని ఏమీ చేయలేవన్నారు. ధైర్యంగా ప్రతి ఒక్కరూ పాదయాత్రలో పాల్గొనాలని, తాను కార్యకర్తలకు అండగా ఉంటానని శ్రీరామ్ భరోసానిచ్చారు.

**భూములు మావి.. నీరు పులివెందులకా?**

సీఎం జగన్ కు తన ప్రాంతం పై ప్రేమ ఉంటే ఫర్వాలేదని.. కానీ పక్క ప్రాంతాల వారికి అన్యాయం చేస్తుండడం సరైంది కాదని శ్రీరామ్ అన్నారు. పులివెందులకు నీరు తీసుకెళ్లే కాల్వ కోసం తాడిమర్రి మండలంలో ఎంతో మంది భూములు ఇచ్చారని.. కానీ వారికి నీరు ఇవ్వకుండా పులివెందులకు తీసుకెళ్లడం ఎంత వరకు సమంజసమని అయన ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఉన్న వారు రైతులు కాదా అని నిలదీశారు. భూములిచ్చిన రైతులకు నీరు ఇవ్వాల్సిందేనని అయన స్పష్టం చేశారు. తాడిమర్రి మండలంలో లక్షలాది రూపాయలు వెచ్చించి పండ్ల తోటలు, వివిధ రకాల తోటలను సాగు చేస్తున్నారని, అలాంటి చోట నీరు ఇవ్వకపోతే.. రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ముందుగా ఈ ప్రాంతంలో భూములు తడిసిన తరువాతనే పులివెందులకు నీళ్లు వెళ్లాలని శ్రీరామ్ అన్నారు.



## పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి20 మనం న్యూస్:

ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది వచ్చిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ను సోమవారం పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పంపిణీ చేశారు, ఓబులదేవర చెరువు మండలానికి చెందిన మండల పరిది లోని లింగాలవారిపల్లెకు చెందిన సోమశేఖర్ రెడ్డి కి 10లక్షలు, కొండకమర్ల గ్రామానికి చెందిన అబ్దుల్ కలాం కు 3 లక్షలు ఆయన పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడి గుండెల్లో వెలుగు నింపాలన్నదే ఆయన లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకుడు షామీర్ భాష. డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, భారతి సిమెంట్ రఫీ, టౌన్ కన్వీనర్ కృష్ణారెడ్డి, సనత్ స్వామి. ఆకుతోటపల్లి బాబాజన్ తదితరులు పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్ ద్వారా ప్రతి పేదవాడి కడుపు నింపుతాం : ధర్మవరం దేశం నాయకులు.

ధర్మవరం. ఫిబ్రవరి 20మనం న్యూస్

ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ అస్పత్రి ప్రక్కన గల పాత అన్న క్యాంటీన్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కి వచ్చిన రోగులు, వారి సహాయకులతోపాటు సంతకు వచ్చిన ప్రజలు పెద్ద ఎత్తున ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పేదవాడికి పట్టెడన్నం పెట్టడానికి చేతులు రావడంలేదని విమర్శించారు. రాబోవుకాలంలో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశమేనని అప్పుడు ప్రతి పేదవారి కడుపు నింపే విధంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో దేశం నాయకులు పురుషోత్తం గౌడ్, పోతలయ్య, వెంకటేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జెడీ ప్రతాప్ రెడ్డిని తొలగించి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

- **ప్రతాప్ రెడ్డి విద్యాశాఖ అధికారా? లేక వైసిపి పార్టీ నాయకుడా**
- **ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్**

కదిరి ఫిబ్రవరి 20 మనం న్యూస్:

స్థానిక కదిరి లోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు రెవెన్యూ డివిజన్ అధికారి రాఘవేంద్ర కి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ విద్యాశాఖ అధికారి అయిన కడప ఆర్జెడీ ప్రతాప్ రెడ్డి అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ఆదోని జ్యోతిర్మయి కాలేజీలో ఆదోని డివిజనల్ స్థాయి హెచ్ఎమ్స్ ,ఎమ్ఇఓ ల సమావేశం పెట్టి అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉంటే ప్రభుత్వ అధికారులు ఎన్నికల ప్రచారం నిర్వహించడం ఏంటనీ ప్రశ్నించి నిరసన తెలియజేసిన ఏఐఎస్ఎఫ్, నాయకులపై పోలీసులను ఉసిగొల్పి లాఠీఛార్జ్ చేయించారని,ఆదోని వన్ టౌన్ సి.ఐ విక్రమసింహ అత్యుత్సాహం ప్రదర్శించి, దుర్మార్గంగా అరెస్టు చేయడం జరిగిందని, నిరసనలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ 20 మంది కార్యకర్తలని దుర్మార్గం గా అరెస్టు చేసి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, తక్షణమే అరెస్టు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను విడుదల చేసి, విద్యార్థి నాయకులను తీవ్రంగా కొట్టి, గాయపరిచిన వన్ టౌన్ సి.ఐ విక్రమసింహ ను సస్పెండ్ చేయాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి



పశ్చిమ నియోజకవర్గంలో (కడప, కర్నూలు, అనంతపురం ఉమ్మడి జిల్లాలు) హెడ్ మాస్టర్స్ ,ఎమ్ఈఓ ,లతో సమావేశాలు జరిపి అధికార పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ విద్యాశాఖ అధికారుల ను బెదిరిస్తున్న అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న ప్రతాపరెడ్డి పై ఎన్నికల కమిషన్ శాఖాపరమైన చర్యలు తీసుకొని సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన తెలియజేస్తున్న విద్యార్థి, యువజనసంఘాల నాయకుల అక్రమంగా అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని కోరారు.ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్య వాదులు, మేధావులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు నల్లజోడు పవన్ , శేషం మహేంద్ర, నాయకులు వేణు, నవీన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జంభన్న తాత రథోత్సవం

డి. హిరేహాల్, ఫిబ్రవరి 20 మనం న్యూస్:

మండల పరిధిలోని పులకుర్తి గ్రామంలో వెలసిన ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ జంబన్న తాత ఆలయంలో సోమవారం నాడు ఘనంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు..ప్రతీ ఏటా ఆనవాయితీగా శివరాత్రి అమావాస్య సందర్భంగా ఈ రథోత్సవం నిర్వహిస్తారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపడతారు. ఈ సందర్భంగా సోమవారం తెల్లవారుజామునే ఆలయంలో పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసి స్వామీ వారికి కుంకుమార్చన రుద్రభిషేకాలు నిర్వహించి ఇతర పూజ కార్యక్రమాలు చేశారు తిరిగి సాయంకాలం స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకి సేవ నిరహించి తిరిగి రథాన్ని ఘుజ మాలలు తోరణాలతో అలకరించి పెద్ద ఎత్తున ప్రజలు గ్రామస్థులు పాల్గొని డప్పు వాయిద్యాల నడుమ శివ నామ స్మరణతో రథోత్సవాన్ని ఊరేగిస్తారు. ఈ రథోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా చిన్నారులు కోలాటం నృత్య ప్రదర్శన నిర్వహించారు గత వంద సంవత్సారాలకు పూర్వం ఇక్కడ జంబన్న తాత సజీవ సమాధి పొంది ఎంతో ప్రసిద్ధి గాంచిన ఈ ఆలయం ప్రాముఖ్యత కలిగిన ఆలయం కావడంతో ఈ రథోత్సవ కార్యక్రమానికి ఆంధ్ర కర్నాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు రథోత్సవ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు.







# ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే జగన్ లక్ష్యం

### గృహ సముదాయాల కోసం స్థల పరిశీలించిన కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి

**కదిరి ఫిబ్రవరి 20మనం న్యూస్:**

కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్ల సమీపాన అనంతపురం హైవే రోడ్డు ప్రక్కన గల ప్రభుత్వ భూమి నందు జగనన్న కాలనీల ఏర్పాటు కోసం కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవానికి ఉన్నత గౌరవాన్ని ఇచ్చే గృహ నిర్మాణాలకు ఇప్పటికే ఎర్రగుంటపల్లి వద్ద, ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా మరియు టిడ్కో హౌసెస్ వెనుక భాగంలో అద్భుతమైన లేఔట్ ల నందు జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి పట్టాలను అర్హులైన వారికి అందజేయడం జరిగిందన్నారు. ఆ తరహాలోని మరో రెండు లేఔట్లను ఏర్పాటుచేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి పట్టాలు అందజేస్తామన్నారు. ఇప్పటికే లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని వారందరికీ కూడా అతి త్వరలోనే ఇంటి పట్టాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు మరియు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తదితర ప్రజా ప్రతినిధులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళితుల ఇళ్ళ స్థలాలను దౌర్జన్యంగా అక్రమించు కుంటున్నారు.

### న్యాయం కోసం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన.



**అనంతపురం. ఫిబ్రవరి 20 మనం న్యూస్**

దళితుల ఇళ్ళ స్థలాలను దౌర్జన్యంగా అక్రమించు కుంటున్నారని వీరి అరాచకాలకు వెంటనే అడ్డుకట్ట వేయాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని పలు చోట్ల ఎస్సీ,ఎస్టీల ఇళ్లను భూ కబ్జా దారుల నుండి కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట జే.ఏ.సీ. అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా సాకే హరి మాట్లాడుతూ.. కష్టపడి కూలీ పనులు చేసి సొంత ఇల్లు కట్టుకుంటే దౌర్జన్యంగా వాటిని కాజేయడం అన్యాయమన్నారు. అవసరాలకు అరకొర అప్పులిచ్చి అధిక వడ్డీని వసూలు చేస్తూ చివరికి ఇల్లు గుంజు కొవడం ఏమిటని ప్రశ్నించారు. అమాయకుల ను టార్గెట్ చేసుకొని ఇల్లు ఉందనే అప్పులు ఇస్తారని,వారం, నెల వడ్డీలకు జమ చేసుకొని ఇల్లు ఖాళీ చేయిస్తున్నారని అయన వాపోయారు.నగర శివార్లలోని టివి టవర్,చంద్ర బాబు కొట్టాలు,కురుగుంట,కక్కల పల్లి రూరల్,మదర్ థెరిస్సా కాలనీ,ఇందిరా నగర్,బిఎన్ఆర్ కాలనీ,తదితర చోట్ల ఎస్సీ,ఎస్టీలకు వడ్డీ వ్యాపారస్తుల నుంచి రక్షణ కల్పించాలని కోరారు. ఎం,అర్,ఓ మంజూరు చేసినట్లు నకిలీ పట్టాలు సృష్టిస్తూ నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని అయన మండిపడ్డారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు.ఈ మేరకు అనంతపురము తహశీల్దార్ శ్రీధర్ మూర్తిని కలిసి కబ్జాల గురించి పిర్యాదు చేశారు. కార్యక్రమంలో జే.ఏ.సీ నాయకులు మన్నల శివయ్య,రేకల కుంట రామాంజనేయులు,రామకృష్ణ,.దొడ్డి ఈశ్వరయ్య,పసులూరు కుమార్,పలు కాలనీల ఇళ్ల స్థలాల బాధితులు పాల్గొన్నారు.





## వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు

# బద్దలు కొట్టిన కురువుల ముద్దుబిడ్డ...

సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో కురువ ఆణిముత్యాన్ని సన్మానిస్తున్న కురువ జిల్లా సంఘం నాయకులు...

**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి పుట్టపర్తి.**
**గోరంట్ల ఫిబ్రవరి 19 మనం న్యూస్**

యోగాలో అష్టా వక్ర ఆసనంలో సుదీర్ఘ అభ్యసికుడుగా ఒక్కసారి...ఒక్క నిమిషం లోనే ఎక్కువ దేశాల కాలింగ్ కోడ్ లను గుర్తించిన వ్యక్తిగా రెండోసారి...వరల్డ్ గిన్నిస్ ఆఫ్ రికార్డు బద్దలు కొట్టిన కురువుల ముద్దుబిడ్డ... చిత్తూరు జిల్లా సదుం మండలం నడిగడ్డ పంచాయతీ కురవపల్లికి చెందిన కురువ మజారి చిన్నమల్లయ్య, కురువ రాజమ్మల కుమారుడు డాక్టర్ కురువ మజారి మల్లికార్జున గిన్నిస్ బుక్ లో రెండుసార్లు సరికొత్త రికార్డులు సృష్టించిన మజారి మల్లికార్జునను సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో కురువ సంఘం నాయకులు కురువ శివానంద, పుట్టపర్తి మండలం కురుబ సంఘం అధ్యక్షుడు కిష్టప్ప, జిల్లా కురుబ సంఘం నాయకులు కేసాని ఆదినారాయణ, గోరంట్ల కిష్టప్ప ( మనం దినపత్రిక రిపోర్టర్ )వెంకట నారాయణ, రిటైర్డ్ ఫైర్ ఆఫీసర్ రామకృష్ణ, కే లక్ష్మీనారాయణ, రమేష్ కరుణాకర్ తదితర కురవ సంఘం నాయకులతో కలసి పుట్టపర్తి పట్టణంలోని సాయి అరామం లో మల్లికార్జున కు జిల్లా కురవలందరి తరఫున అభినందనలు శుభాకాంక్షల తెలుపుతూ పూలమాలలతో సత్కరించి దుశ్యాలవులతో సన్మానిస్తూ శ్రీ సత్య సాయి బాబా చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ అభినందన సందర్భంలో సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ.... చిత్తూరు జిల్లా సదుం మండలం కురువపల్లి కి చెందిన చిన్న మల్లయ్య రాజమ్మల కుమారుడు డాక్టర్ మజారి మల్లికార్జున రెండుసార్లు వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించడం పట్ల దేశ రాష్ట్ర జిల్లా కురువలందరి తరఫున అభినందనలు,శుభాకాంక్షలు తెలుపుతున్నామని, అంతేగాక మజారి మల్లికార్జున మా కురువ కులస్తులై ఉండటం మాకు చాలా సంతోషాన్ని ఆనందాన్ని కలిగించిందని, యోగాలో అష్టా వక్ర ఆసనంలో సుదీర్ఘ అభ్యసికుడుగా ఒక్కసారి...ఒక్క నిమిషం లోనే ఎక్కువ దేశాల కాలింగ్ కోడ్ లను గుర్తించిన వ్యక్తిగా రెండోసారి...వరల్డ్ గిన్నిస్ ఆఫ్ రికార్డు బద్దలు కొట్టిన వ్యక్తిగా ప్రపంచ రికార్డులు నెలకొల్పాడని, గతంలో చెన్నైకి చెందిన వ్యక్తి ఒక్క నిమిషంలో 51 దేశాలు కాలింగ్ కోడ్ లను గుర్తించగా మేజారి మల్లికార్జున ఒక నిమిషంలో 56 దేశాల కాలింగ్ కొడ్ లను గుర్తించి ఈ రికార్డు తన సొంతం చేసుకున్నాడని, రెండు గిన్నిస్ రికార్డులు సాధించిన వ్యక్తిగా అరుదైన గుర్తింపు పొందాడని వ్యవసాయ కుటుంబం లో పుట్టి, తల్లిదండ్రులు వ్యవసాయం మీదే ఆధారపడి జీవితం సాగిస్తున్నారని, మల్లికార్జున విద్యాభ్యాసం నడిగడ్డ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తర్వాత చిత్తూరు జిల్లా జవహర్ నవోదయ విద్యాలయంలో తర్వాత పుట్టపర్తి లోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి విశ్వవిద్యాలయంలో బిఏ ఎంఏ ఎకనామిక్స్ చేసి 2022లో ఎకనామిక్స్ పీహెచ్డీ కూడా పొందారని, తర్వాత ఒక సంవత్సరం పాటు విశాఖపట్నం జిల్లా లోని భీమిలిలో యోగాలో పీజీ డిప్లమో పూర్తి చేశారని, ఈ రికార్డు కోసం మల్లికార్జున దాదాపు నాలుగు నెలల పాటు సాధన చేశారని 2002లో డిసెంబర్లో రెండుసార్లు ప్రయత్నించి విఫలమయాడని, జనవరి 26న పుంగనూరులో ఇద్దరు నిపుణుల సమక్షంలో ఈ రికార్డు కోసం ప్రయత్నించి విజయవంతంగా రికార్డు నెలకొల్పాడని, ఆ వీడియోలను రికార్డింగ్ చేసి లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ వారికి పంపగా వారు దానిని సమీక్షించి కొత్త రికార్డుగా గుర్తిస్తూ మల్లికార్జునకు. గత బుధవారం లండన్ నుంచి ప్రశంస పత్రాన్ని పంపారని, అలాగే ఇప్పుడు తిరుపతిలో వీర ఎడ్యుకేట్ పేరుతో ఒక స్టార్టప్ కంపెనీ స్థాపించి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం కెరియర్ గైడెన్స్ యోగ మొదలైన వాటిలో శిక్షణ ఇస్తున్నారని ప్రభుత్వం ఇలాంటి మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి మేధాశక్తికి పదును పెట్టిన వారికి గుర్తింపు కలిగే విధంగా సహాయ సహకారాలు అందించాలని మా కురువ కులస్తులు, జిల్లా సంఘం నాయకులు మీడియా ముఖంగా తెలియజేస్తున్నామని సామకోటి ఆదినారాయణ తెలిపారు.

# తెదేపా కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కందికుంట

- కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా
- కార్యకర్తలకు ఆపద వస్తే అరక్షణం ఆగను
- కదిరి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి ఫిబ్రవరి 20 మనం న్యూస్:**

ఆయన ఒక మాజీ శాసనసభ్యుడు మాజీ ఎమ్మెల్యే కానీ కార్యకర్తలకు ఆపద వస్తే అరక్షణం కూడా ఆలస్యం చేయకుండా కార్యకర్త కుటుంబం వద్దకి వెళ్లి వాలి వారి బాగోగులు విచారించి వారికి తగినంత ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటాను అంటూ భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నాడు కదిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. వివరాల్లోకి వెళ్తే ఎన్ పి కుంట మండలం పెడపల్లి కి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లబకష్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న కదిరి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ అల్లా బకాష్ ఇంటి కి వెళ్లి పరామర్శించి అధైర్య పడవద్దు ఎల్లవేళలా అండగా ఉంటానంటూ వారికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు, కదిరి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ఏ సామాన్య కార్యకర్తలు పలకరించిన తమకు దేవుడు లాంటి కందికుంట ఉన్నాడు అని అంటారు, తను అందజేసే ఆర్థిక సహాయం తను కుడిచేత్తో అందజేస్తే ఎడమ చేయి కూడా తెలియకుండా అందజేస్తాడని కార్యకర్తల అభిప్రాయం, కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ తనను నమ్ముకున్న వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు వెన్నుదన్నుగా నిలుస్తూ ముందుకు కదులుతున్నాడు అని కదిరి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బహిరంగంగానే చెబుతున్నారు.

# శ్రీ సిద్దేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు గట్టి పోలీసు బందోబస్తు

**- సిఐ సురేష్ బాబు**



**మడకశిర,ఫిబ్రవరి 20,మనంన్యూస్:** అమరాపురం నండలం,హేమావతిలో వెలసిన శ్రీ హెంజేరు సిద్దేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు గట్టిపోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు స్థానిక సిఐ ఎం.సురేష్ బాబు తెలిపారు బ్రహ్మోత్స వాల్లో అతి కీలకమైన స్వామివారి అగ్నిగుండం మహొత్సవం కార్యక్రమాన్ని ఆయన స్వయాన పర్వేక్షించారు.ఈ సందర్బంగా ఆయన మీడియా మిత్రులతో మాట్లాడుతూ వారం రోజులుగా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు,అవాంఛనియా సంఘటన లకు తావులేకుండా ప్రత్యేక పోలీసు నిఘా ఉంచడం జరిగిందన్నారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఎస్ఐ,హెడ్ కానిస్టేబళ్ళు,మహిళా కానిస్టేబళు ు,హోం గార్డులు,స్పెషల్ పార్టీ పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.స్వామి వారి బ్రహ్మోత్సవాలు జయప్రదం చేసేందుకు భక్తులతో పాటు ప్రతిఒక్కరు సహకరించల్సిందిగా సిఐ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చైర్మన్ డాక్టర్ నళిని జన్మదిన వేడుకలు

**మడకశిర,ఫిబ్రవరి 20,మనంన్యూస్:**



రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బి.నళిని జన్మదినవేడుకలను సోమవారం కుంచిటివక్కలిగా సముదాయం సోదరులు, సోదరీమణులు, యువకులు, అభినవులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు, శ్రీ షిర్డీ సాయిబాబా,శ్రీ సిద్దేశ్వర స్వామి, శ్రీ చంద్రమౌలేశ్వర, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి తదితర దేవాలయాలలో ప్రత్యేక పూజలను జరిపించారు,పలుచోట్ల వివిధ సేవాకార్యక్రమాలను చేపట్టారు. తన జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రత్యేక్షంగా,పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపి దీవించిన ప్రతిఒక్కరికి చైర్మన్ నళిని పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో అగళి ఎంపీపీ రేణుక కామరాజు, రఘువీర్, నగేష్, సత్యనారాయణ, చంద్రమౌళి, ఎంపీటీసీలు నారాయణ గౌడ, కెంచప్ప, నాయకులు మల్లికార్జున, గడ్డం నరసేగౌడ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గాదేవి అమ్మవారికి చండీహోమము

**లేపాక్షి మనం న్యూస్ ఫ్రిబ్రవరి 20:**



లేపాక్షి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని వీరభద్రస్వామి దేవాలయం నందు సోమవారం మద్యాహ్నం దుర్గాదేవి అమ్మవారికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం హెచ్ నరసింహమూర్తి పర్యవేక్షణలో ఆగమికులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు చండీ హోమమును నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం లోని దేవుళ్ళను ప్రత్యేకంగా అలంకరించారు.యాగశాలలో హోమాలు నిర్వహించి. దుర్గాదేవి, వీరభద్రస్వామి, రఘునాథస్వామి, పాపనాశేశ్వరస్వామి ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహాల చుట్టు ప్రదర్శన చేసి పూజలు నిర్వహించారు. అదేవిధంగా శివపార్వతులను సింహ వాహనంలో ఊరేగించారు. అభిషేకార్చనలు, మహా పూర్ణాహుతి హోమము తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ముద్దిరెడ్డిపల్లికి చెందిన పొడుకొట్టి శేఖర్, నాగభూషణరెడ్డి దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా సోమవారం రాత్రి లేపాక్షి వైఎస్సార్సీపీ కన్వీనర్ నారాయణస్వామి సహకారంతో ముత్యాలపల్లకి లో శివపార్వతులను అంగరంగ వైభవంగా ఊరేగిస్తారని మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో కీలుగుర్రాలు ప్రదర్శనలు జరుగుతాయని పేర్కొన్నారు.

## ఆర్‌జెడి ప్రతాప్ రెడ్డిని
# వెంటనే తొలగించాలి

**- ఏ.ఐ.ఎస్.ఎఫ్. నిరసన ప్రదర్శన.**

**ధర్మవరం. ఫిబ్రవరి 20 మనం న్యూస్ :**



ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు స్థానిక కాలేజీ సర్కిల్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదుట సోమవారం ఏ ఐ ఎస్ ఎఫ్ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య,నియోజకవర్గ అధ్యక్షుడు శివలు మాట్లాడుతూ ఆర్జెడి ప్రతాపరెడ్డి అధికారిగా కాకుండా అధికార పార్టీకి ఎన్నికల ఏజెంట్ గా వ్యవహరిస్తున్నారన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించేందుకు అడ్డదారులు తొక్కుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.కడప, కర్నూలు, అనంతపురం ఉమ్మడి జిల్లాల్లో ఇప్పటికే రహస్య సమావేశాలు నిర్వహిస్తుండడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీ ఎన్నికల ఏజెంటుగా వ్యవహరిస్తున్న ఆర్.జె.డి. ప్రతాపరెడ్డిని వెంటనే విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

ఎన్నికల కమిషన్ వారు విచారణకు ఆదేశించినప్పటికీ లెక్కచేయకుండా హెచ్.ఎంలు, ఉపాధ్యాయులతో రహస్య సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆర్జెడి ప్రతాపరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ పట్టణ నాయకులు కుమార్, నవీన్, మురళి, వినోద్, మహమ్మద్, చందు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## జూడో చాంపియన్ షిప్ పోటీలలో సత్తాచాటిన ధర్మవరం విద్యార్థినులు.

**ధర్మవరం. ఫిబ్రవరి 20 మనం న్యూస్:** బోపాల్ లో జరిగిన సెకండ్ ఖేలో అల్ ఇండియా జూడో చాంపియన్ షిప్ పోటీలలో ధర్మవరం విద్యార్థినులు సత్తా చాటారు.సోమవారం ఆర్ డి టీ ఆధ్వర్యంలో ధర్మవరం కొత్తపేట మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో జూడో క్లబ్ కార్యక్రమం జరిగింది. బోపాల్ లో జరిగిన సెకండ్ ఖేలో ఆల్ ఇండియా ఉమెన్స్ జూడో ఛాంపియన్షిప్ పోటీలలో ధర్మవరం విద్యార్థులు పాల్గొన్నారు.మైనస్ 32 కేజీ విభాగంలో వై. సాయి ప్రియ ర్యాంకింగ్ మెడల్ సాధించారు.పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్తినులను ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, మాజీ వైస్ ఛైర్మెన్ చదమూరి నారాయణరెడ్డి, కొత్తపేట మున్సిపల్ బాలికోన్నత పాఠశాల పి.ఇ.టి అశ్వినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూడో ఎన్. ఐ.ఎస్. కోచ్ ఇనయత్ బాషా మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.

## తారకరత్న మృతి పార్టీకి తీరని లోటు : మాజీ మంత్రి పల్లె



**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి 20 మనం న్యూస్:** సినీ నటుడు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు మృతి అటు సినీ పరిశ్రమకు ఇటు తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు, సోమవారం ఆయన హైదరాబాదులో తారకరత్న మృతదేహాన్ని సందర్శించి పూలమాల లు వేసి నివాళులర్పించారు, తారకరత్న చిన్న వయసులోనే సినీ రంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నాడని తారకరత్న ఆత్మకు శాంతి చేకూరా లని భగవంతుని ప్రార్థిస్తున్నానని వారి కుటుంబ సభ్యులకు మనోధారని కల్పించాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.

## మట్టి రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీడీవో

**నల్లచెరువు, ఫిబ్రవరి 20, మనం న్యూస్ :**



ఉపాధి హామీ పథకం లో భాగంగా నల్లచెరువు మండలం తలమర్లవాండ్లపల్లి గ్రామం లో జరుగుతున్న దేవి రెడ్డి పల్లి నుంచి గంగమ్మ గుడి వరకు జరుగుతున్న రోడ్డు పనులను ఎంపీడీఓ శకుంతల పరిశీలించి మస్టర్ వెరిఫికేషన్ చేయడం జరిగింది. 257 రూపాయలు దినసరి వేతనం వచ్చే విధంగా పనిచేయాలని ఉపాధి హామీ కూలీలకు సూచనలు సలహాలు ఇచ్చారు ఎండలు పెరుగుతున్నందున ఉదయమే వచ్చి పనులు చేసుకోమని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఆరిఫ్ ఖాన్, వేమ నారాయణ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# పాపం పసివాళ్లు

**• విద్యార్థులతో గొడ్డు చాకిరీ**

**• ఉపాధ్యాయుల తీరుపై విమర్శలు**

**రొద్దం ఫిబ్రవరి 20 మనం న్యూస్ :**

అసలే ఎండాకాలం , మిట్ట మధ్యాహ్నం విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారు... త్రాగు నీటి కోసం విద్యార్థులను గోనిమేకలపల్లి గ్రామం నుండి 2 కిలో మీటర్లు పంపి నీరసింపజేస్తున్నారు. మండలంలోని పెద్దగువ్వలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల తీరు విమర్శలకు దారితీస్తోంది... విద్యాభ్యాసం కోసం విద్యార్థులు చేత వెట్టి చాకిరి చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెలిసిందే.. అందుకోసం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయి.. పాఠశాలల్లో సౌకర్యాలు సైతం మెరుగ్గా ఉండగా ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా ఇలా విద్యార్థుల చేత కిలోమీటర్ల దూరం నుండి నీటిని తెప్పించి ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదంటూ విమర్శలు కురిపిస్తున్నారు...



## కేజీబీవి విద్యార్థులకు 4డి స్క్రీనింగ్.

**విడపనకల్లు ఫిబ్రవరి 20 మనం న్యూస్ :** విడపనకల్లు మండల పరిధిలోని మాలాపురం గ్రామంలోని కస్తూరిబా గాంధీ విద్యార్థినులకు 4డి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని డాక్టర్ జె. వి. శ్రీధర్ నిర్వహించారు.పుట్టుక తో వచ్చే లోపాలు, పోషకాహారం వలన వచ్చే లోపాలు, పిల్లలకు సోకే వ్యాధులు, వైకల్యం తో కూడిన అభివృద్ధి ఆలసస్యాల తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. ముగ్గురు విద్యార్థునులను మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రి కి రెఫర్ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రమీల దేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, జయ భారతి, ఆరోగ్య పర్యవేక్షకురాలు, ఆరోగ్య కార్యకర్త బి. లక్ష్మి,, నూర్ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయంపల్లి పర్వతేశ్వరా పాడిపంటలు సమృద్ధిగా పండించరా.

**ఉరవకొండ ఫిబ్రవరి 20 మనం న్యూస్ :** సుప్రసిద్ధ సిద్దా వదూత రాయంపల్లి పర్వతేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం భక్తులు, రైతులు, పాడిపంటలు సమృద్ధిగా పండించి కరువు కాటకాలను పారద్రోలాలని కోరుతూ ప్రత్యేక ,అభిషేకాలు పూజలు, జరిపించారు. సోమవారం ఈశ్వరునికి ఇష్టమైన రోజు కావటం. అదీ అమావాస్య కావడంతో దేవస్థానంలో అమావాస్య పూజలు నిర్వహించారు. స్వామివారిని విశేష పుష్పాలతో అందంగా, ప్రత్యేకంగా అలంకరించి పర్వతేశ్వరుని భక్తులు ప్రార్థించారు. దేవస్థానంలో అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

## సచివాలయం తనిఖీ నిర్వహించిన ఎంపిడిఓ వెంకట నాయుడు.

**బ్రహ్మసముద్రం.ఫిబ్రవరి20(మనం న్యూస్) :** బ్రహ్మసముద్రం మండలం పరిధిలోని ఎరడికెరగ్రామ సచివాలయం ను ఎంపి డి ఓ వెంకట నాయుడు అకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచిస్తూ వేసవి కాలం వచ్చేసిందనీ గ్రామాల యందు త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలి తెలియ చేశారు, గ్రామాల యందు ప్రభుత్వం నుండి వచ్చు



సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చుడాలని సూచించారు. అనంతరం గ్రామము నందు వేసిన సిమెంటు రోడ్డును పరిశీలించారు. ఈ కార్య క్రమంలో పి.అర్ ఎ ఈ.విజయ్ కృష్ణ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన వాల్మీకులు....

- గుట్టూరు మంగమ్మకు ఎమ్మెల్సీగా ప్రకటించడం హర్షణీయం...

**గోరంట్ల ఫిబ్రవరి 20 మనం న్యూస్**

హిందూపురం మాజీ ఎంపీ కీర్తిశేషులు గంగాధర్ సతీమణి గుట్టూరు మంగమ్మ కు స్థానిక సంస్థలు ఎన్నికల కోటాలో ఎమ్మెల్సీగా ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించడం పట్ల వాల్మీకి కులస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా సోమవారం రాత్రి గోరంట్ల పట్టణంలోని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, వాల్మీకి కులస్తులను గుర్తించి మహిళకు ఎమ్మెల్సీగా ప్రకటించడం పట్ల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సముచిత న్యాయం కల్పించడం, బీసీల అభివృద్ధికి కృషి చేయడం ఎంతో ఆనందంగా ఉందని, వచ్చే ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి వాల్మీకి కులస్తులు కట్టుబడి ఉంటూ, మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గా ప్రమాణ స్వీకారం చేయడం కోసం తీవ్రంగా కృషి చేస్తామని పిలుపునిచ్చారు, అలాగే ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ కు వైఎస్ఆర్సిపి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, సరోజ నాగే నాయక్, మేదర శంకర, ఆది ప్రభావతి, పరిగి శంకర, నాగరాజు, సచివాలయ మండల కన్వీనర్ రంగారెడ్డి, పతి నాయక్,గిరిధర్ రెడ్డి,అతా వుల్లా,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నంజప్ప భౌతిక దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే...

**గోరంట్ల ఫిబ్రవరి 20 మనం న్యూస్ :** గోరంట్ల మండలం వడిగేపల్లి పంచాయతీ పరిధిలోని పూలగూర్లపల్లి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త శంకర తండ్రి నంజప్ప మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ వారి నివాసం వద్దకు చేరుకొని నంజప్ప మృతదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి,సర్పంచ్ సరోజ నాగేనాయక్, మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప యాదవ్,ఎంపీపీ ప్రమీల భర్త మూర్తి, కురువ సత్యనారాయణ తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రాయదుర్గం ముస్లిం సోదరులు మక్కాయాత్ర

**రాయదుర్గం, ఫిబ్రవరి 20 మనం న్యూస్ :** పట్టణానికి చెందిన 4 టీవీ న్యూస్ స్టేట్ బ్యూరో చీఫ్ మొహమ్మద్ షఫీ, రేషమ్ అమానుల్లా , ఫయాజ్ వీరి కుటుంబ సభ్యులు బయలుదేరారు. ఈ శుభ సందర్భంగా వీరికి హెల్పింగ్ హాండ్స్ ఫ్రెండ్స్ గ్రూపు తరఫున మక్కాకు వెళ్ళు ముస్లిం సోదరులను శాలువాలతో సత్కరించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఖాజీ సైఫుల సాబ్ పాల్గొని (వీరి ప్రయాణం సాఫీగా సాగాలని) ప్రత్యేక దువా పటించారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీక్,ఇనాయత్, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరు ఐక్యతతో పనిచేయాలి

**పార్టీ కార్యాలయంలో క్లస్టర్లు యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం**

- **నందమూరి తారకరత్న మృతి పట్ల ఘన నివాళులు**
- **ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వికృతి చేష్టలతో అన్ని రంగాలు నాశనం**
- **వైసీపీ ప్రభుత్వంలో అరకొర సంక్షేమ పథకాలు**
- **చాలీచాలని స్థలంలో ఇల్లు కట్టుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు**
- **చంద్రబాబు నాయుడు హయాంలోనే పూర్తిస్థాయిలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు**
- **పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నామినేషన్ ను విజయవంతం చేయాలి**
- **మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం, ఫిబ్రవరి 20 మనం న్యూస్:**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి చాలా సానుకూల వాతావరణం ఉందని కలిసి శ్రమిస్తే అత్యధిక మెజార్టీ ఖాయమని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం కాలవ రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్లు, యూనిట్ ఇంఛార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత 23 రోజుల పాటు మృత్యువుతో పోరాడి మృతి చెందిన తారకరత్న చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వికృత చేష్టలతో అన్ని రంగాలను నాశనం చేశాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చారని,టిడిపి పాలనలో వివిధ రంగాల్లో రాష్ట్రం గణనీయమైన ప్రగతిని సాధించిందన్నారు. అమరావతి పోలవరం నిర్మాణాలకు అధిక ప్రాధాన్యమిస్తూనే, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు రూ.10వేలకోట్లు వెచ్చించడడం తెలుగు ప్రభుత్వంలోనే సాధ్యమైందన్నారు. అన్నివర్గాల నిరుపేదలకు పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు నారా చంద్రబాబు నాయుడు పాలనలోనే సక్రమంగా అందాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాంకేతిక కారణాలతో అరకొర సంక్షేమ పథకాలు అందిస్తూ నిరుపేదలను దారుణంగా మోసం చేస్తున్నాడన్నారు. జగన్ పాదయాత్రలో45 ఏళ్లకే మహిళలకు ఫించన్లు ఇస్తానని, అమ్మ ఒడి, 25లక్షల పక్కాఇళ్లు కట్టిస్తానని, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని ఇలాంటి మాయ మాటలతో మహిళలను ఆకట్టుకొని దారుణంగా మోసం చేశాడన్నారు. పట్టణాల్లో ఒక సెంట్ స్థలంలో ఇళ్లు కట్టుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ చేపడుతున్న బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్ళినప్పుడు, స్వయంగా మహిళలలే వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. సిపిఎస్ రద్దుపై పోరాడుతున్న ఉపాధ్యాయులపై జగన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడన్నారు. మేధావులు, ఉద్యోగులు ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని గద్దె దించడానికి పట్టుదలగా ఎదురుచూస్తున్నారన్నారు.

రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి నాలుగేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ఇక్కడినుండి ఇసుకను కర్ణాటకకు తరలించడం పక్క రాష్ట్రం నుండి పెద్దఎత్తున అక్రమంగా మద్యం తీసుకొచ్చి కోట్లుగడించడం తప్ప ప్రజలకు అతని వల్ల ఇసుమంతైనా మేలుకలగలేదని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ కాపు నిలిపివేశాడన్నారు. రాష్ట్రంలో గజదొంగ జగన్మోహన్ రెడ్డి అయితే రాయదుర్గంలో చిల్లర దొంగ కాపు రామచంద్రారెడ్డి అని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరు ఐక్యమత్యంగా కృషి చేయాలని కాలవ శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు సూచించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి బుధవారం దాఖలు చేస్తున్న నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాలవ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంఛార్జీలు కాదలూరు మోహన్ రెడ్డి, పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, కాలువ సన్నన్న, ఎంపిటిసిలు మురుడి గంగాధర, మొండి మల్లికార్జున, రాయదుర్గం పట్టణం, రూరల్, గుమ్మఘట్ట, డీ. హీరేహాల్ మండలాల యూనిట్ ఇంఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదుకు ఈకెవైసి పూర్తీ చేయాలి.

**జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్.**



**అనంతపురం. ఫిబ్రవరి 20 మనం న్యూస్ ప్రతినిధి :**

పంట నమోదుకు ఈ కె వై సి ని త్వరితగతిన పూర్తీ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం వ్యవసాయ శాఖ జె. డి. కార్యాలయంలో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల నియామవాళి అమలులో ఉండడంవల్ల జిల్లా వ్యవసాయ, అనుబంధ శాఖ అధికారులతో మాత్రమే జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరుగుతోందన్నారు.అలాగే గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యల గురించి అయన వివరించారు.తదుపరి అజెండా వారిగా వ్యవసాయ, వాటి అనుబంధ శాఖల ప్రగతి నివేదికను సభ్యులకు తెలియజేసారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్ర నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ప్రగతి నివేదికలను సభ్యులకు తెలియజేసారు.ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పంట నమోదు కు సంబంధించిన రైతు యొక్క ఈ కె వై సి ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు. అలాగే పప్పుశెనగ పంటకు సంబంధించి గిట్టుబాటు ధరతో పప్పుశెనగను కొనుగోలు చేయడం జరుగు తుందన్నారు.కనుక రైతులు రైతు భరోసా కేంద్రంలలో ఆర్ బి కే సిబ్బంది ద్వారా పంట నమోదు చేసుకోవాలన్నారు. మార్కుఫెడ్ డి.ఎం. జాప్యం చెయ్యకుండా త్వరగా కొనుగోలును ప్రారంభించాలన్నారు. ఈ సంవత్సరం మిల్లెట్ ఆఫ్ ద ఇయర్ ప్రకటించడం వలన వ్యవసాయ అధికారులు డి.ఆర్.సి. ద్వారా క్షేత్రస్థాయిలో చిరుధాన్యాల సాగు పట్ల అవగాహన కల్పించి, సాగు విస్తీర్ణం పెంచాలన్నారు. తద్వారా మార్కెటింగ్ చేయడానికి అవకాశాలు లభించగలవన్నారు.కార్యక్రమంలో జిల్లా స్థాయి వ్యవసాయ అనుబంధ స్థాయి అధికారులు, డివిజన్ సహాయ సంచాలకులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం తనిఖీ నిర్వహించిన సూపర్ వైజర్ పద్మజ

**బ్రహ్మసముద్రం,ఫిబ్రవరి,20(మనం న్యూస్):**

బ్రహ్మసముద్రం మండల కేంద్రము లో నీ అంగన్వాడీ సెంటర్ ను సూపర్ వైజర్ పద్మజ తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించి పిల్లలకుమెనూప్రకారం నాణ్యమయిన భోజనం అందించాలని సూచించారు. పిల్లల యొక్క బరువు ,ఎత్తు, సక్రమంగా తీయించి భల హీనత గల పిల్లలకు.అదనపు ఆహారం ఇవ్వాలని ఇవ్వాలని సూచించారు.బాలింతలు , గర్భవథులకు ప్రోటీన్స్ గలఆ హెూరం ఇవ్వాలని .వారు పళ్ళు.కూరగాయలు. ఆకుకూరలు విరివిగా వాడేవిదంగా వారికి తగు సూచనలు సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్య క్రమంలో సూపర్ వైజర్ పద్మజ.అంగన్వాడీ కార్యకర్తలు సత్యవతి, శాంతమ్మ.ఆయాలు పాల్గొన్నారు.









ఓ ప్రజా ప్రతినిధి ముఖ్య అనుచరుడిది... ఆర్ అండ్ బి రోడ్డు స్థలంలో ఇలా



నగరంలోని నడిమి వంక నుండి బళ్లారి రోడ్డుకు పోయే ప్రభుత్వ ఆర్ అండ్ బి రోడ్డు స్థలంలో అక్రమంగా నిర్మించుకున్న ప్రముఖుల కమర్షియల్ భవంతులు



సంక్రాంతి పండుగ ముందు రోజు రాత్రి పడగొట్టింది ఈ భవంతులే... ఎమ్మెల్యే అనంత చేతుల మీదుగా ఒకటి ప్రారంభం

## అమ్మతోడు... అమాయకులవి దొరికితే అడ్డంగా

# పడగొడతారు!!

**అనంతపురం లీగల్ ఫిబ్రవరి 20, మనం న్యూస్:**

ప్రజా సంక్షేమం కోసం అండగా నిలబడుతున్న ప్రభుత్వానికే పంగనామాలు పెట్టేలా ఏటా రూ,100 కోట్లకు పైచిలుకు మొత్తాలను పక్కదారి పట్టిస్తున్నారు. ఇంత జరుగుతున్న పలువురు నగర ప్రముఖులు తూ.. అని దుమ్మెత్తి పోస్తున్న దర్యాప్తు సంస్థల అధికారులు సైతం తూ.. అని ఇటువైపు చూడకుండా తుడుచుకొని పోతుండడం కోస మెరుపు. ఇదే కాదు.. గతంలో చెప్పాము ఇప్పుడు చెబుతున్నాం. అనంతనగరంలో నూటికి 99 అనధికారిక సెల్లార్ లు, అందులో మళ్ళీ షాపురూములు, ఇదే కాక పూర్తి డివియేషన్, నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఫ్లోర్ నిర్మాణాలు, 14 శాతం పన్నుకే పంగనామం పెట్టేలా పలుచోట్ల భవంతుల్లో లోపాయి కారి ఒప్పందాలు. ఇవే కాక నగరపాలకకు ఎలాంటి పన్ను చెల్లించకుండానే ఏర్పాటైన అతిపెద్ద భారీ కమర్షియల్ షెడ్ లు అనంతనగరం కలియ తిరిగితే వందల్లో కనిపిస్తాయి.

**ఇలా చెప్పుకుంటూ పోతే** రోజు రోజుకు అనంత నగరపాలక టౌన్ ప్లానింగ్ విభాగం హద్దు అదుపు లేకుండా అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ ఏపీలోనే టాప్ ప్లేస్ లోకి పోతుందనే పలువురు నగర ప్రముఖులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ మరో కోస మెరుపు ఏమిటంటే సంక్రాంతి పండుగ ముందు రోజు రాత్రి ఎలాంటి అనుమతి లేదని పడగొట్టిన ఓ భారీ షెడ్డు నిర్మాణంలో ఏర్పాటైన ద్విచక్ర వాహన షోరూమ్ ను **ఎమ్మెల్యే అనంత చేతుల మీదుగా** ప్రారంభింపజేసి ఈ అక్రమాల ప్లానింగ్ అధికారులు ఏ విధమైన సంకేతాలను జనంలోకి పంపుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. నిజంగా అనంతపురం అర్బన్ లో ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి కి జనం హారతులు పడుతున్నారు. గడప గడప లోను స్వయంగా వారే వచ్చి తమ సమస్యలు చెప్పుకుని పరిష్కరించు కుంటున్నారు. అభం శుభం తెలియని ఆయన్ను సైతం ఇలాంటి అనధికారిక కట్టడాలలో ఏర్పాటైన వాణిజ్య సముదాయాలను ప్రారంభింపజేస్తూ చెడ్డ పేరును తెచ్చి పెడుతున్నారని ఆయన అభిమానులు, పలువురు కార్పొరేటర్లు సైతం ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అనంత నగరపాలక లోని అక్రమ కట్టడాలకు చరమగీతం పాడి పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వానికి రూ, కోట్ల ఆదాయం సమకూర్చేలా కృషి చేయాలని పలువురు అనంత ప్రజానీకం కోరుతున్నారు.

## జనంలో ధైర్యంగా తిరుగుతున్నామంటే అందుకు జగనన్నే కారణం








**అనంతపురం, ఫిబ్రవరి 20 మనం న్యూస్ :**

శింగనమల మండలం కేంద్రం రామాలయం దగ్గర జరిగిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథుల శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ మన రాష్ట్రానికి, మన నియోజకవర్గానికి మన మండలానికి, మన ఊరికి ఎంత మేలు జరిగింది? అని ఆలోచించాలని తెలిపారు. అలా కాకుండా చంద్రబాబులా మనవాళ్లకే మేలు జరగాలని ఆలోచిస్తే, ఆయన్ని ఇంట్లో కూర్చోబెట్టినట్టుగానే అందరినీ కూర్చోబెడతారని తెలిపారు. ప్రజలు తెలివైనవాళ్లని, వారిని తక్కువ అంచనా వేయవద్దని తెలిపారు. కాలంతో పాటు పరిపాలనా విధానాలు కూడా మారాయని, తెలుగుదేశం వాళ్లలా ఐదేళ్లు ఇంట్లో కూర్చుని, ఎన్నికల ముందు ఓట్లు అడిగితే వేసే పరిస్థితులు లేవని అన్నారు. నిత్యం ప్రజల మధ్యలోనే ఉండాలని, అదే జగనన్న నిర్దేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలతో ఒకొక్క నియోజకవర్గానికి రూ.1150 కోట్లు మహిళల అకౌంట్లలోకి వెళ్లాయని అన్నారు. అదే మన శింగనమల నియోజకవర్గానికి వస్తే రూ. 1200 కోట్లు వచ్చాయని తెలిపారు. ఇప్పుడు మనం జనంలోకి కాలర్ ఎగరేసుకుని తిరగ వచ్చు, ధైర్యంగా చెప్పవచ్చునని అన్నారు. ఇది మనకు జగనన్న ఇచ్చిన గౌరవమని అన్నారు. అందుకనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లినప్పుడు మనకి ఎదురవుతున్న జనాభిమానమే అందుకు నిదర్శనమని అన్నారు. తెలుగుదేశం వాళ్లు ఎప్పుడైనా ఇలా ప్రజల్లో తిరిగారా? అని ప్రశ్నించారు. డబ్బులు ఈరోజుంటాయి...రేపు పోతాయి. కానీ పేరొక్కటే చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈరోజున ప్రతీ ఇంటికి వెళ్లి అడగండి. ఆ వాలంటీరు బాబు వచ్చి, ఇచ్చి వెళ్లాడని అంటారు. ఊళ్లోకి వెళితే మిమ్మల్నే ఆప్యాయంగా పిలుస్తారు. తనవారిగా గౌరవిస్తారు. ఇదీ మనం గుర్తించాలని అన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏ రాజకీయ నాయకుడికి ఇంతటి పేరు రాలేదని అన్నారు. మనసున్న ముఖ్యమంత్రి గా జగనన్న పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. దేశమంతా ఈరోజున ముఖ్యమంత్రి జగనన్న వైపు చూస్తోంది. సంక్షేమ పథకాల వైపు చూస్తోందని తెలిపారు.

బుక్కరాయసముద్రం మండలం చెరువు కట్ట కింద సాయిబాబా కల్యాణమండపంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథుల శిక్షణా కార్యక్రమం కూడా జరిగింది.కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య,నియోజకవర్గ పరిశీలకుడు వలివేడు రాజారెడ్డి ,ఎంపీపీలు, జడ్పీటీసీలు , సింగిల్ విండో ప్రెసిడెంట్లు ,ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కన్వీనర్ , నాయకులు,కార్యకర్తలు,సచివాలయ కన్వీనర్లు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పేరు మార్చుకుని తిరుగుతున్న నిందితుడు అరెస్టు. ప్రశంసించిన ఎస్.పి.



**అనంతపురం. ఫిబ్రవరి 20 మనం న్యూస్**

పేరు మార్చుకొని గత 16 సంవత్సరాలుగా హైదరాబాద్ లో తలదాచుకుంటున్న ఓ నిందితుడిని అనంతపురం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. 2006 లో అనంతపురం వన్ టౌన్ పోలీసు స్టేషన్లో నమోదైన ఓ కేసులో స్థానిక టి.వి.టవర్ ప్రాంతానికి చెందిన షేక్ మహబూబ్ బాషా కోర్టుకు హాజరు కాకుండా హైదరాబాద్ బి.హెచ్.ఇ.ఎల్. ప్రాంతంలో తలదాచుకుంటున్నాడు. కొత్తపల్లి శ్రీనివాసులుగా పేరు మార్చుకుని ఆధార్ కూడా అదే పేరున తీసుకున్నాడు. అయినప్పటికీ అనంతపురం పోలీసులు వదల్లేదు. నిఘాపెట్టి షేక్ మహబూబ్ బాషాను సోమవారం అరెస్టు చేశారు ఈ కేసు ఎల్ పి సీ లో ఎన్ బి డబ్ల్యూ ను అమలు పరిచిన అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, సి.ఐ రవిశంకర్ రెడ్డి, సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.

# నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రయాణం

## ఉల్లాసం వెనుక విషాదం

## ఆ కటుంబానికి ఆదుకునేదెవరు..?

## ఏకైక కొడుకు అనంత లోకాలకు



విషాదం మిగిల్చిన ఎడ్ల బండ్ల ఊరేగింపు

ముదిగుబ్బ, ఫిబ్రవరి 20, మనం న్యూస్.

ముదిగుబ్బ మండలం సంకేపల్లి గ్రామ సమీపాన వెలిసిన వీరనా రాయణ ఉత్సవంలో ఆపశ్రుతి చోటుచేసుకొని యువ రైతు అశోక్ రెడ్డి అసువులు బాసిన విషయం విదితమే. రెండు రోజుల కిందట ఎడ్లబండి ప్రమాదంలో మృతి చెందిన అశోక్ రెడ్డి ఆ కుటుంబానికి పెద్ద దిక్కు. బత్తలపల్లి మండలం దాడితోటకు చెందిన వెంకటరెడ్డికి ఒక్కగానొక్క కుమారుడు అశోక్ రెడ్డి వైద్యశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది సకాలంలో వైద్య శాఖ అధికారులు స్పందించి ఉంటే అశోక్ రెడ్డి బతికేవాడని వాళ్ళ గ్రామస్తులు ఆదోని వ్యక్తం చేస్తున్నారు వెంకటరెడ్డి కుమారుడుకి ఏకైక సంతానం. వెంకటరెడ్డికి ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు ఇదివరకే అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుంచి ఆ కుటుంబ బరువు బాధ్యతలు అశోక్ రెడ్డి పైనే పడింది. తమకున్న మూడెకరాల పొలంలోనే వ్యవసాయం చేసుకొని జీవనం సాగించేవారు. వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రులతో పాటు భార్య సుజిత, కుమార్తె వైష్ణవిలను అశోక్ రెడ్డే పోషించేవాడు. అయితే అశోక్ రెడ్డి అకాల మరణంతో బాధిత కుటుంబం వీధిన పడింది. కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆధారం కోల్పోయారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అశోక్ రెడ్డి మరణం తీవ్ర విషాదాన్ని నింపింది. అశోక్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని డాక్టర్లు కుటుంబీకులకు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు సోమవారం సాయంత్రం గ్రామంలో అశోక్ రెడ్డి అశ్రునయనా ల నడుమ అంత్యక్రియలు నిర్వహించారు.

**నిర్లక్ష్యమే కారణమా...**

అశోక్ రెడ్డి అకాల మరణానికి ఎవరు బాధ్యులనేది చర్చనీయాంసంగా మారింది. అధికారుల ముందస్తు చర్యలు లేకనే ఇలాంటి దుర్ఘ టన చోటు చేసుకుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఏటా మహాశివరాత్రి మరుసటి రోజు నిర్వహించబోయే వీరానారాయణ స్వామి పరుషకు లక్ష మందికి పైగా భక్తుల సమ్మేళనం జరుగుతుందన్న అంచనాకు తగ్గట్టు ముందు జాగ్రత్తలు తీసుకోక పోవడమన్న ప్రశ్నలు త లెత్తుతున్నాయి. పరుషలో ముఖ్యముగా ఎడ్ల బండ్ల, ట్రాక్టర్ల ఊరేగింపు పోటీల నేపథ్యంలో ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం ఇందుకు బలాన్ని చేకూరుస్తోంది. ఇలాంటి ప్రమాదకరమైన ఊరేగింపును పురస్కరించుకొని వైద్య శాఖ ఇక్కడ ఒకరు, లేదా ఇద్దరు డాక్టర్ల పర్యవేక్షణ అత్యవసరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా అత్యవసర వేళల్లో 108, 104 వాహనాలను అందుబాటులో ఉంటే అందులోని ఆధునీకరణ వైద్య సౌకర్యాలు ఉంటాయి. కేవలం కింది స్థాయి వైద్య సిబ్బంది కొన్ని రకాల మందులతో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తే సరిపోతుందా..? అన్న విమర్శలు వెంటాడుతున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే గాయాలపాలైన బాధితునికి సకాలంలో అంబులన్స్ లో వెంటనే ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలకోసం ఆసుపత్రికి చేర్చి ఉంటే అశోక్ రెడ్డి ప్రాణాలు దక్కేవని పలువురి అభిప్రాయం. అంతే కాకుండా ట్రాఫిక్ సమస్య కూడా మరో కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తీవ్రంగా గాయపడిన అశోక రెడ్డిని ఓ ప్రయివేటు వాహనంలో వైద్యం కోసం ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. అయితే వాహనాలు స్థంభించి పోవడంతో సకాలంలో బాధితునికి వైద్య వసతులు అందలేదు. పలు కారణాలతోనే నిండు ప్రాణం గాలిలో కలిసిపోయింది. ఉన్న ఒక్కగానొక్క కొడుకు పోయి ఆ తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిల్చాగా జీవితాంతం తోడుగా వస్తాడనుకున్న భర్తను పోగొట్టుకొని పసుపు కుంకాలకు దూరమైంది బాధిత అశోక్ రెడ్డి భార్య. ముక్కు పచ్చలారని పసిబిడ్డ తండ్రి వాత్సల్యాన్ని పోగొట్టుకుంది.




నామమాత్రానికి ఆరోగ్య శిబిరం



## నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం..

మొదటి పేజీ తరువాయి

భూ సేకరణకు సంబంధించి రేగాటిపల్లి పొలం పట్టాదారు రైతులతో జిల్లా స్థాయి నెగోషీయేషన్ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో తిప్పినాయక్, తాసిల్దార్ యోగేశ్వర దేవి,రైల్వే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎలీశా, పట్టా దారు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మవరం మండలంలో 8మంది రైతులతో 2.50 ఎకరాలు, రేగాటిపల్లి గ్రామంకు చెందిన ఐదు మంది రైతులతో 0.98 ఎకరాలు భూ సేకరణ చేసినట్లు తెలిపారు. ఈ భూ సేకరణలో భూమిని కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారము అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 2020 లో ధర్మవరం-పెనుగొండ రైల్వే లైన్ల కొరకు భూ సేకరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో పట్టాదారు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో 103 మొబైల్ ఫోన్లు రికవరి.

మొదటి పేజీ తరువాయి

అదేవిదంగా ఇప్పటి వరకు ప్రొఫెషనల్ కొరియర్ సహకారంతో ఇతర రాష్ట్రాల,ప్రాంతాల ప్రజలకు ఉచిత డోర్ డెలివరీ ద్వారా 73 మొబైల్ ఫోన్లు అందజేశారు. ఈ సేవలను జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ప్రవేశపెట్టినప్పటి నుండీ 5325 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి అందజేసారు.ఇప్పటి వరకు రికవరి చేసి బాధితులకు అప్పజెప్పిన మొబైల్ ఫోన్ల విలువ సుమారు రూ. 8.63 కోట్లు ఉంటుంది. ప్రతీ వారం తరహా లోనే సోమవారం కూడా మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వారికి అందించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.జిల్లా ఎస్ పి కి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్ యాదవ్ , సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను అందుకునేందుకు వచ్చిన బాధిత ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే

# జీవో నెంబర్ 1

- రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను రద్దు చేయాలి
- సిపిఐ పార్టీ నాయకుల డిమాండ్



రాయదుర్గం, ఫిబ్రవరి 20, మనం న్యూస్.

పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎం నాగార్జున, ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1 ని రద్దు చేయా లి. ఈ విషయంపై హైకోర్టులో విచారణ నడుస్తున్నది.

హైకోర్టు తీర్పు వచ్చేంతవరకు కూడా అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1. అమలు చేస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే ఈ జీవో నెంబర్ 1.ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఆంగ్లేయుల కాలం నాటి జీవోను తీసుకువచ్చి నేడు ర్యాలీలు,ధర్నాలు సమావేశాలు, రాస్తా రోకోలు చేయకుండా ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందు కుకూడా వీలుకాకుండా.జీవో నెంబర్ ను తీసుకురావడం బాధాకరం. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ దీన్ని వ్యతిరేకిస్తూ,ఇలాంటి జీవోలను తీసుకురావడం హేయమైన చర్య ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నది. ఈ విషయంపై ప్రజా సంఘాలు. రాజకీయ పార్టీలు న్యాయవాదులు,విద్యార్థి సంఘాలు, రైతు సంఘాలు ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ కూడా ప్రభుత్వంలో ఏమాత్రం ఈ విషయంపై ఉలుకు పలుకు లేదని ఈ విషయంపై రాష్ట్రవ్యాప్తంగా జీవో నెంబర్1.రద్దు కోసం మేధావులు.రాజకీయ పార్టీలు విద్యార్థి సంఘాలు. కార్మిక సంఘాలు. రాష్ట్ర సదస్సు పోరాట కమిటీ డిక్లరేషన్.

చలో అసెంబ్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వీటిపై గవర్నర్ కూడా స్పందించి జీవో నెంబర్ వన్ అని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ నాయకులు కోరారు. ప్రజలకు రక్షణకల్పిస్తున్న రక్షక బటులు.కూడా ఈ విషయంపై వ్యతిరేకంగా ఉంటూ ప్రేక్షక పాత్ర వహించడం చాలా బాధాకరం. త్వరలో జరుగు చలో అసెంబ్లీ.. కార్యక్రమా నికి. సిపిఐ పార్టీ. అనుబంధకార్మిక సంఘాలు. ఇతర ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ మరియు మైనార్టీ సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత కల్పించిన





అనంతపురం, ఫిబ్రవరి 20 మనం న్యూస్ :

స్థానిక 2వ రోడ్డు లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ మరియు మైనార్టీ సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత కల్పించిన సందర్భంగా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురము జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పైలా నరసింహయ్య గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, తదనంతరం కేక్ కట్ చేసి కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో నగర పాలక మేయరు శ్రీ వసీం సలీం గారు, డిప్యూటి మేయరు శ్రీ కోగటం విజయ భాస్కర్ రెడ్డి గారు, విశ్రాంత జడ్జి మరియు రాష్ట్ర బి.సి కమీషన్ సభ్యులు శ్రీ క్రిష్టప్ప గారు, వివిధ కార్పోరేషన్ చైర్ పర్సనలు, డైరెక్టర్లు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.